www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 248 మంగళవారం, జూన్ 02, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ..?
- జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం రేవంత్



**ఆదిలాబాద్,జూన్ 01 :** ఆదిలాబా ద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలను కుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మిగతా2లో...

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## - తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూన్ 01 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిగతా2లో...

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 01 :** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మిగతా2లో...

# వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 01 :** వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మిగతా2లో...



# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటికే 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట,జూన్ 01 :** వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మిగతా2లో...

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట,జూన్ 01 :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ మిగతా2లో...



# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

## - కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ,జూన్ 01 :** సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ మిగతా2లో...

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే...
- ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 01 :** ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో మిగతా2లో...

మంగళవారం,
జూన్ 02, 2026

పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరించారు. ప్రతీప శక్తుల నుండి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణంలోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలనీ కోరిన ఆయన.. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలనీ సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆకాంక్షించారు. ల్గ÷తాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు, సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు కేసీఆర్ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# వర్షాభావంపై రైతులకు అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

(మొదటి పేజీ తరువాయి)

షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది.

న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరుణ్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.

# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పం దం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.


# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు.టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# ఉద్యోగుల పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపు

## - దస్త్రంపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు




**అమరావతి,జూన్ 01:** రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్‌లో డ్రైనేజీ సిల్ట్ సమస్యకు చెక్

- స్థానికుల ఫిర్యాదుపై రంగంలోకి దిగిన

**మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్ జూన్ 02 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో అధికారుల తక్షణ స్పందనతో తొలగించిన సిల్ట్, మట్టి కుప్పలు తెప్పలుగా పేరుకు పోతాయి. ఈ నేపథ్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో గత 15 రోజులుగా డ్రైనేజీల నుంచి వెలికితీసిన సిల్ట్, మట్టి కుప్పలు రహదారుల పక్కనే పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండలు, వర్షాల మధ్య ఆ కుప్పల నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పాటు దోమల బెడద పెరగడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో స్థానికులు ఈ విషయాన్ని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి వాట్సాప్ ద్వారా తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదును స్వీకరించిన వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ కాలనీలో పర్యటించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ సిల్ట్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదింపులు జరిపారు. వాటర్ వర్క్స్ విభాగం అధికారి హిమజతో ఫోన్‌లో మాట్లాడి, ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న సిల్ట్, మట్టి కుప్పలను అత్యవసరంగా తొలగించాలని కోరారు.శమాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జోక్యంతో అధికారులు వెంటనే స్పందించి జేసీబీ యంత్రాల సహాయంతో డ్రైనేజీ సిల్ట్, మట్టి కుప్పలను తొలగించే పనులను చేపట్టారు. కొద్దిసేపట్లోనే సమస్యను పరిష్కరించడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. సుదీర్ఘకాలంగా ఇబ్బందులు పెడుతున్న సమస్యకు తక్షణ పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం చూపిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టిన వాటర్ వర్క్స్ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు కాలనీల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్‌కు చెందిన శశి, వేణు, ఎల్లయ్య గౌడ్, సురేందర్, శేఖర్, శ్రీనివాస్, శ్రవణ్ గుప్తా, బాలమణి కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల పరిరక్షణకు మరింత బలోపేతం కావాలి

**-- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మికి మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య శుభాకాంక్షలు**



**బాలానగర్ జూన్ 02 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గద్వాల విజయలక్ష్మికు జీహెచ్ఎంసీ బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆమెకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాండూరి నరేందర్ ఆచార్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు మహిళా కమిషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గద్వాల విజయలక్ష్మి నాయకత్వంలో కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేసి మహిళల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై జరిగే అన్యాయాల నివారణతో పాటు వారికి న్యాయం చేకూర్చే దిశగా మహిళా కమిషన్ మరింత చురుకుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మాజీ వార్డు సభ్యులు జె. చంద్రపాల్, ఎన్. లచ్చా గౌడ్ తదితరులు పాల్గొని గద్వాల విజయలక్ష్మి కు అభినందనలు తెలియజేశారు. మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనలో ఆమె విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లారెడ్డి సేవలు అభినందనీయం

- ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం
- టీజీ ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు









**వెంకటాపూర్, ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 01 (పీపుల్స్ న్యూస్)**
ప్రతిఉద్యోగికి పదవీ విరమణ సహజమని ములుగు డీఈ పులుసం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఎన్పీడీసీఎల్ లైన్మెన్ పులి మల్లారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడారు. విద్యుత్ శాఖలో 22 సంవత్సరాలుగా వినియోగదారులతో మమేకమై సేవలను అందించి, తనతో పాటు విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చాడని కొనియాడారు. అనంతరం మల్లారెడ్డి దంపతులకు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతరం పదవి విరమణ పొందుతున్న మల్లారెడ్డి సరోజన కూతురు తౌటి రెడ్డి శిరీష జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న చేసిన విద్యుత్ శాఖలో ప్రతి ఒక్కరికి సానుకూలంగా ఉంటూ ఎవ్వరికి తలొగ్గ కుండా పనిచేసే విద్యుత్ శాఖలో అందరి మన్నలను పొందడం గొప్ప విషయం అని అన్నారు. విద్యుత్ శాఖ కుటుంబానికి మేమందరం రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం రెండవ కూతురు అనూష, చిన్న కూతురు శృతి మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ప్రాబ్లమ్స్ ఉన్నా కూడా అటు కుటుం బానికి విద్యుత్ శాఖకు అనుసంధానంగా ఉంటూ మమ్మల్ని కంటికి రెప్పలాగా చూసుకోవడం గొప్ప విషయం అని కన్నీటి పర్యాయం అయ్యారు .ఈ కార్యక్రమంలో డిసిసి బి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాలరావు, ఏటూరునాగారం డిఇ పురుషోత్తం, ఏడిఈ ములుగు వేణుగోపాల్, ఏఈ వెంకటాపూర్ రమేష్, జె ఏ ఒ ములుగు రంగారావు, సబ్ ఇంజనీర్ సాంబరా జు, 327 యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్, ములుగు రీజినల్ సెక్రటరీ రామచందర్, ములుగు డివిజన్ సెక్రెటరీ వేణుగోపాల్, టి ఆర్ వి కే ఎస్ రాష్ట్ర నాయ కులు హరిప్రసాద్, ములుగు జేయవో రంగారావు, వెంకటాపూర్ సెక్షన్ సిబ్బంది ,అన్ మ్యాన్డ్ వర్కర్స్ , బ్రేక్డౌన్ టీం మెంబ ర్లు,విద్యుత్ శాఖ సిబ్బంది, నర్సింగాపూర్ ఉపసర్పంచ్ గొర్రె ఓదెలు, మాజీ రామప్ప ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తండ రమేష్, రైత్ను కమిటీ సభ్యులు ఎర్రబెల్లి సుధాకర్ రావు, తాళ్ల పెల్లి కుమార్ స్వామి, జూపల్లి రాజు, రెడ్డి మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బి.యస్.పి. నాయకులు, ఉత్తమ సామజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు జన్మదిన వేడుక.



**ఖమ్మం /నేలకొండపల్లి/ జూన్ 1/(పీపుల్స్ న్యూస్ )**
నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు జన్మదిన వేడుక ది రిహాబిలిటేషన్ గౌతమ బుద్ధ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అయన చేసిన సేవలు గుర్తు చేసారు. కరోనా సమయంలో అనేకమంది పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, పేదలకు కూరగాయలు బియ్యం పంపిణీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు పంపిణీ మొదలగునవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆనందరావు మాదిగ, పయనంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల సుధాకర్ మాదిగ, కవి సామ్రాట్ చిలకబత్తిని వీరబాబు, జూనియర్ ఘంటసాల తేజావత్ రాజు నాయక్, రక్షణ సేవ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ సిద్దెల విజయ్ దళపతి, బిజెపి అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.


# బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజుకు ప్రతిష్టాత్మక 'తెలంగాణ పోలీస్ సేవా పతకం'.



**బాలానగర్ జూన్ 02 ( పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ పోలీస్ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది. విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ, అంకితభావాన్ని కనబరిచిన పోలీస్ అధికారులను ప్రభుత్వం సేవా పతకాలతో గౌరవించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో మొత్తం 631 మంది సిబ్బందిని ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజును ప్రతిష్టాత్మక 'తెలంగాణ పోలీస్ సేవా పతకం' వరించింది.వివిధ విభాగాల్లో కనబరిచిన ధైర్యసాహసాలు, నిబద్ధతకు గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులను ప్రభుత్వం ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ఇందులో బాలానగర్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింహా రాజు తన విశిష్ట సేవలకు గానూ 'తెలంగాణ పోలీస్ సేవా పతకానికి' ఎంపికై ప్రత్యేక గుర్తింపు సాధించారు.ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చే ఈ గుర్తింపు ఎంతో గర్వకారణం. బాధ్యతను మరింత పెంచింది. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ పతకాలను అందజేయనున్నారు. ఈ పురస్కారం రావడానికి సహకరించిన ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు ఈ పురస్కారాలు పోలీస్ శాఖలో మరింత ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రజల కోసం మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు తోడ్పడతాయని సీఐ నర్సింహా రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
- దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.








**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 1 (పీపుల్స్ న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో జాప్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37,ఇతర శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారుప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైస్ చైర్మన్ గా డాక్టర్ గడ్డం శ్రీనివాస్



**హైదరాబాద్, జూన్ 1 (పీపుల్స్ న్యూస్) :** బేగం పేట ప్లాజా హోటల్ లో ఎమ్మెల్యే , పీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యం లో జరిగిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంకు ముఖ్య అతిథిగా పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైస్ చైర్మన్ గా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ కు నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్రాష్ట్ర సైబర్ మోసాల దందాను చేదించిన సైబర్ క్రైమ్ పోలీసులు



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 1 (పీపుల్స్ న్యూస్) :**
అంతర్రాష్ట్ర సైబర్ మోసాల దందాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చేదించారు. ఒక వ్యవస్థీకృత ఛేదించి, విషింగ్, సిమ్ మానిప్యులేషన్, ఓటీపీ డైవర్షన్, మోసపూరిత ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీలలో పాల్గొన్న ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం ..... పశ్చిమ బెంగాల్ కు చెందిన సెలిం మండల్‌ను ట్రాన్సిట్ వారెంట్‌పై అరెస్టు చేసి, జ్యుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు. పోలీసు కస్టడీలో ఉండగా నిందితులు సిటీబ్యాంక్ ప్రెస్టీజ్ క్రెడిట్ కార్డ్ డివిజన్ అధికారులుగా నటిస్తూ, డీఓటీ వెరిఫికేషన్ నెపంతో బాధితులను ఇ–సిమ్‌లను ఫిజికల్ సిమ్ కార్డులుగా మార్చుకునేలా ప్రేరేపించారు. హానికరమైన అప్లికేషన్లు ముందుగానే లోడ్ చేయబడిన మొబైల్ పరికరాలను కొరియర్ సేవల ద్వారా బాధితులకు పంపించారు. సిమ్ కార్డులు చొప్పించగానే, ఓటీపీలు మరియు బ్యాంకింగ్ హెచ్చరికలు నిందితులకు మళ్లించబడ్డాయి. దీనివల్ల వారు బ్యాంకు ఖాతాలలోకి అనధికారికంగా ప్రవేశించి, మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీలు జరపడానికి వీలయ్యింది. పౌరులు ఫోన్ కాల్స్‌లో తెలియని వ్యక్తులతో ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు లేదా సిమ్‌కు సంబంధించిన సమాచారాన్ని పంచుకోవద్దని కోరడమైనది. ధృవీకరించని మూలాల నుండి అందుకున్న, తెలియని లేదా కొరియర్ ద్వారా వచ్చిన పరికరాలలో సిమ్ కార్డులను పెట్టవద్దని కూడా ప్రజలకు సూచించారు.

## పేదల పట్టా భూములను రక్షిస్తాం: కౌన్సిలర్ ఇంద్రసేన



**గడ్డపోతారం, జూన్ 1 (పీపుల్స్ న్యూస్) :** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి గ్రామంలో సర్వే నంబర్ 42లో గతంలో పేదలకు కేటాయించిన 91 ఇళ్ల స్థలాల భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాకు పాల్పడుతున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం కేటాయించిన భూములను కాపాడాలని, తమ భూములు తమకే దక్కేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టాదారులు మాట్లాడుతూ, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న కిష్టయ్యపల్లి 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన వారి సమస్యలను తెలుసుకున్నారు. పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జాకు గురికాకుండా కాపాడుతామని, అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పేదల హక్కులను పరిరక్షించేందుకు తాను అండగా ఉంటానని, లబ్ధిదారుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి కాపాడేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ ఇంద్రసేన భరోసా ఇచ్చారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జూన్ 2న కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు
- జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు






**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 1 (పీపుల్స్ న్యూస్)**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు చాటిచెప్పేలా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం

- మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం
- జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు





**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 1 (పీపుల్స్ న్యూస్)**
ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ప్రకృతిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోంఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షైన్ స్టూడియో బ్యానర్ పై సినిమా చిత్రీకరణ







- రామప్పలో క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి సీతక్క తనయుడు సూర్య
- రామలింగేశ్వర స్వామికి సినిమా యూనిట్ బృందం ప్రత్యేక పూజలు



**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 1 (పీపుల్స్ న్యూస్)**
షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న "ప్రొడక్షన్ నెం. 2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిథులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్దు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పేరిట చెరువుల మట్టి అక్రమ రవాణా



**మంథని, జూన్ 1 :** చెరువుల్లో పూడికతీత, ఆధునీకీకరణ పనుల పేరిట తీసిన మట్టిని రైతుల పొలాల పేరు చెప్పుకొని కొందరు భారీ ఎత్తున అక్రమ రవాణా చేస్తున్నారు. చెరువుల్లో ఎక్స్‌కవేటర్లు ఏర్పాటు చేసి ఉదయం నుంచి అర్థరాత్రి వరకు వందలాది ట్రాక్టర్లతో మట్టిని ఇటుక బట్టిలు, వెంచర్లు, ప్రైవేట్ ఇంటి నిర్మాణస్థలాలు, ఇతర కమర్షియల్ పనులకు తరలించి భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. పది రోజులుగా పగలు రాత్రి తేడా లేకుండా మంథని పట్టణంలోనే యథేచ్ఛగా కొనసాగుతున్న మట్టి దందా పై ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. మంథని పట్టణ శివారులోని అయ్యాగారి చెరువు, రావుల చెరువులో కొనసాగుతున్న పూడిక తీత పనుల్లో తీసిన మట్టిని కొందరు రైతుల పేరిట వారి పొలాలకు తరలించగా అత్యధికంగా కమర్షియల్, ప్రైవేట్ స్థలాలకు, ఇట్టుక బట్టిలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తమకు కావాల్సిన మట్టి కోసం లోతుగా భారీ గుంతలు తీసుకుండటంతో చెరువులో గుంతలు ఏర్పడాయి. వర్షాలు పడితే ఇందులో నీరు చేరి చెరువులోకి వెళ్ళే రైతులు, మత్స్యకారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉంది. మరో వైపు చెరువు పూడికతీత, రింగ్ బండ్ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడికతీత మట్టి ఇతర కమర్షియల్ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు మనుగడ.

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
- పులిగుండాల ఎకో టూరిజం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం/జూన్01/(పీపుల్స్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పులిగుండల ఎకో టూరిజం ప్రాజెక్టు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణ సంరక్షణ అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు.పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రకృతిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించగలమన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని తెలిపారు. మొక్కలను కాపాడితేనే భవిష్యత్ తరాల జీవనం మెరుగ్గా ఉంటుందని, నేడు పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరని అన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆరూరి



**వరంగల్ :** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలతో పాటు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబ్బ శ్రీనివాస్ పల్లి దుబ్బ వీరలక్ష్మి ఇటీవల మృతి చెందగా సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కాశిబుగ్గలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకుని వీరలక్ష్మి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బాలాజీ నగర్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పస్తం యాదగిరి, సుందరయ్య నగర్ కు చెందిన జావిద్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఏనుమాముల ప్రాంతానికి చెందిన పార్టీ నాయకుడు సౌరం జీవశాస్త్రి తల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందగా జీవశాస్త్రి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నేరెళ్ల రాజు, బండి రజిని కుమార్, కేతిరి రాజశేఖర్, గంద్రాతి భాస్కర్, ముడుసు నరసింహ, పత్రి సుభాష్, పత్రి రాజపోశాలు, జంగం రాజు, నాగనబోయిన మాధవి, నవీన్, సౌరం కళ్యాణ్, పస్తం నర్సింగం, కేతిరి సమ్మక్క, పున్నం ప్రభాకర్ ఆడెపు అశోక్ రాజమౌళి, సునీల్, ఏలీయా, అజయ్, పస్తం రాజేష్, తదితరులు పాల్గొన్నారు


# 18 కిలోల గంజాయిని పట్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్‌కు నగదు ప్రోత్సాహం





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 1 (పీపుల్స్ న్యూస్) :** ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ అన్నారు. మే 30న రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆరుగురు వ్యక్తులు ఔరంగాబాద్‌కు వెళ్తున్నట్లు చెబుతూ షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక లగేజీ బ్యాగ్‌ను ఎక్కించేందుకు ప్రయత్నించారు.అయితే ఆ బ్యాగ్‌పై అనుమానం వచ్చిన బస్సు కండక్టర్ శ్రీకాంత్ అందులో ఉన్న వస్తువుల గురించి వారిని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో అప్రమత్తమైన శ్రీకాంత్ వెంటనే ఆ లగేజీ బ్యాగ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బ్యాగ్‌ను పరిశీలించగా అందులో సుమారు 18 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయిని రవాణా చేస్తున్న పరారీలో ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సమాజ భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భారీ మొత్తంలో గంజాయి పట్టుబడేందుకు సహకరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్ శ్రీకాంత్ను కుకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.

# రాయదుర్గం భూములకు ఏమాత్రం తగ్గని క్రేజ్ - తాజావేలంలో ఎకరా భూమి రూ.204 కోట్లు



**రాయదుర్గం:** రాయదుర్గం భూముల డిమాండ్ ఏమాత్రం తగ్గడం లేదు. టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో ఎకరం ధర రూ.204 కోట్లు పలికింది. రాయదుర్గంలో ప్లాట్ నంబర్ –4కు చెందిన 5 ఎకరాల 9 గుంటల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించింది. ఈ భూములను వంశీరామ్? బిల్డర్స్? సంస్థ సొంతం చేసుకుంది. ఎకరం రూ.204 కోట్లు పలకడంతో టీజీఐఐసీకి ఇవాళ్టి వేలంలో వేయి కోట్లకు పైగా ఆదాయం లభించింది.కోటి చొప్పున పెంచుకుంటూ : ఈరోజు ఉదయం 11గంటలకు ప్రారంభమైన ఈ ఆక్షన్?లో పలు సంస్థలు పాల్గొన్నాయి. ప్రారంభ ధర 139 కోట్ల రూపాయల నుంచి ప్రారంభమైన వేలం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఐటీ కారిడార్?లో ప్రధాన ప్రాంతంలో ఈ భూమి ఉండటంతో స్థిరాస్తి సంస్థలు పోటీ పడ్డాయి. ఒక్కో సంస్థ కోటి పెంచుకుంటూ బిడ్డింగ్ దాఖలు చేశాయి. ఇలా ఏకంగా ఎకరా 200 కోట్ల రూపాయలు దాటింది. 204 కోట్ల రూపాయలకు ఫైనల్ బిడ్డింగ్ దాఖలు చేసిన వంశీరాం బిల్డర్స్ కు టీజీఐఐసీ భూమిని అప్పజెప్పనుంది. అక్టోబర్?లో నిర్వహించిన భూమి వేలంలోనూ వంశీరాం బిల్డర్స్ 160కోట్ల రూపాయలు చెల్లించి ఎకరా భూమిని దక్కించుకుంది.వేలంతో రూ.2529కోట్ల ఆదాయం : టీజీఐఐసీ నిర్ధారించిన ప్రారంభ ధరతో పోలిస్తే 46 శాతానికి పైగా ధర పెరిగింది. ఈ భూమి వేలం వల్ల టీజీఐఐసీ 1038 కోట్ల రూపాయల ఆదాయం రానుంది. రెండు రోజుల క్రితం టీజీఐఐసీ నిర్వహించిన భూమి వేలంలోనూ ఎకరా 237 కోట్ల రూపాయలు పలికింది. సత్వ నాలెడ్జి సిటీ పక్కనే రెండు రహదారులను కలిపే విధంగా ఉన్న భూమికి ఎకరా 237 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ భూమి వల్ల 1490 కోట్ల రూపాయలు టీజీఐఐసీకి వచ్చింది. రెండు విడతల్లో 11.38 ఎకరాలకు నిర్వహించిన భూవేలం వల్ల టీజీఐఐసీకి మొత్తం 2529 కోట్ల రూపాయలు వచ్చింది. గత అక్టోబర్ నిర్వహించిన భూమి వేలంలో ఎకరా ధర 177కోట్ల రూపాయలు పలికింది. ఆ ధరతో పోలిస్తే అధిక ధర నమోదు కావడం వల్ల టీజీఐఐసీ అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ గ్లోబల్ హబ్?గా మారుతుండటం, రియల్ ఎస్టేట్?కు అవకాశాలు పెరగడం, రాయదుర్గం, నార్సింగి ప్రాంతాల్లో భూములకు రెక్కలు వచ్చాయి.అభివృద్ధి ప్రాజెక్టులతో భూములకు డిమాండ్ : ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగరం శివారు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్వెహించిన భూమి వేలంలోనూ వంశీరాం బిల్డర్స్ 160కోట్ల రూపాయలు చెల్లించి ఎకరా భూమిని దక్కించుకుంది.వేలంతో రూ.2529కోట్ల ఆదాయం : టీజీఐఐసీ నిర్ధారించిన ప్రారంభ ధరతో పోలిస్తే 46 శాతానికి పైగా ధర పెరిగింది. ఈ భూమి వేలం వల్ల టీజీఐఐసీ 1038 కోట్ల రూపాయల ఆదాయం రానుంది. రెండు రోజుల క్రితం టీజీఐఐసీ నిర్వహించిన భూమి వేలంలోనూ ఎకరా 237 కోట్ల రూపాయలు పలికింది. సత్వ నాలెడ్జి సిటీ పక్కనే రెండు రహదారులను కలిపే విధంగా ఉన్న భూమికి ఎకరా 237 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ భూమి వల్ల 1490 కోట్ల రూపాయాచ్ఎండీఏ అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. శామీర్‌పేట్ అవుటర్ రింగ్‌ను కలుపుతూ ప్యారడైజ్ నుంచి ఎలివేటెడ్ కారిడార్ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇంకోవైపు అవుటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుంచి ఆమన్‌గల్లు వరకు నాలుగు లైన్లలో గ్రీన్‌ఫీల్డ్ హైవేను నిర్మిస్తున్నారు. ఇది హైదరాబాద్? నగరాన్ని భారత్ ఫ్యూచర్ సిటీతో అనుసంధానం చేసేలా నిర్మాణం చేయనున్నారు.భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం : ఈ విధంగా అన్ని వైపులా అటు అవుటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో రానున్న ట్రిపుల్‌ఆర్ పైకి నగరం నుంచి చేరుకునేలా రవాణా సౌకర్యాలు సిద్ధం అవుతున్నాయి. ఈ మధ్యలో ఉన్న భూములకు భవిష్యత్తులో మంచి ధరలు పలికే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఐటీ ప్రాంతంలో వ్యాపార, వాణిజ్య, నివాస సముదాయాలకు విపరీతమైన డిమాండ్ ఉంటోంది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకపోవడంతో దేశంలోని అనేకమంది పోటీ పడి మరీ ఈ భూములను కొనుగోలు చేస్తున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలి

**- మల్కాజ్గిరి సీపీ బి. సుమతి**

**మల్కాజ్గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 1 (పీపుల్స్ న్యూస్):** సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని మల్కాజ్గిరి సీపీ బి. సుమతి సూచించారు. సోమవారం కీసర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభా గాల నిర్వహణ, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం క్రైమ్ విభాగం సిబ్బందితో, రిసెప్షన్ , ఇతర విభాగల సిబ్బం దితో మాట్లాడి వారి విధులపై అవగాహనను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన సీపీ, అక్కడి పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.విభాగాల ఇన్‌చార్జిలు, స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై విధుల నిర్వహణలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే సాంకేతిక యాప్‌ల వినియోగం, ఎన్పీడిఎస్ కేసుల దర్యాప్తు, మీ సురక్ష అప్లికేషన్‌లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, వివ రాలను ఎప్పటికప్పుడు నవీకరించడం వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు సురక్షితమైన, పారదర్శకమైన, సమ ర్థవంతమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కీసర ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, యస్ ఐ లు , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








# ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సిందని, వేదిక మార్పు అన్యాయమని డీకే శివకుమార్ వ్యాఖ్యలు

**కర్ణాటక :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫైనల్ వేదిక మార్పుపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సి ఉండగా, దాన్ని గుజరాత్‌కు మార్చడం కర్ణాటకకు జరిగిన అన్యాయమని ఆయన పేర్కొన్నారు. అయితే మరోవైపు వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గుజరాత్‌పై జరిగిన ఫైనల్ పోరులో ఆర్సీబీ విజయం సాధించి మరోసారి ఛాంపియన్‌గా నిలిచిన నేపథ్యంలో డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫైనల్ వేదిక మార్పు అంశాన్ని ప్రస్తావిస్తూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. “ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సింది. కానీ మాకు అన్యాయం జరిగింది. రాజకీయ కారణాల వల్లే మ్యాచ్‌ను వేరే వేదికకు తరలించారు. దీనిపై నేను మరింతగా మాట్లాడదలచుకోలేదు” అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది కూడా కప్ మనదే! అయితే వేదిక వివాదాన్ని పక్కనబెడితే, ఈ సీజన్‌లో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబర్చిందని ఆయన కొనియాడారు. గత సీజన్ విజయ పరంపరను కొనసాగిస్తూ





మరోసారి టైటిల్‌ను సొంతం చేసుకోవడం గొప్ప విజయమని పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం తరపున, రాష్ట్రంలోని కోట్లాది ఆర్సీబీ అభిమానుల తరపున జట్టుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎక్స్‌లో కూడా డీకే శివకుమార్ ప్రత్యేక సందేశం పోస్టు చేశారు. “వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్‌ను గెలిచి ఆర్సీబీ చరిత్ర సృష్టించింది. పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఛాంపియన్లకు ఉండే పోరాటస్ఫూర్తితో జట్టు మరోసారి బెంగళూరుకు గర్వ కారణంగా నిలిచింది” అని ఆయన పేర్కొన్నారు. “ఈ రాత్రి బెంగళూరు మరోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ ఏడాది కూడా కప్ మనదే. ఆటగాళ్లు, కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్, ప్రతి అడుగులో జట్టుకు అండగా నిలిచిన లక్షలాది మంది అభిమానులకు అభినందనలు” అని శివకుమార్ పేర్కొన్నారు. ఆర్సీబీ విజ యాన్ని ఆయన ఫ్రాంచైజీ చరిత్రలో స్వర్ణాక్ష రాలతో నిలిచిపోయే ఘట్టంగా అభివర్ణించారు..సమష్టి కృషికి వచ్చిన ఫలితం! మరోవైపు కర్ణాటకలో పదవి నుంచి వైదొలగనున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఆర్సీబీ విజయంపై స్పందించారు. జట్టు మొత్తం టోర్నమెంట్‌లో దూకుడైన క్రికెట్ ఆడిందని, ప్రత్యర్థి జట్లకు సమాధానం చెప్పే అవకాశం కూడా ఇవ్వలేదని కొనియాడారు. “టోర్నమెంట్ మొత్తం ఆర్సీబీ ఆటగాళ్లు భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో ఆడిన తీరు విశేషం. వారి దూకుడైన ఆటకు ప్రత్యర్థి జట్లు సమాధానం వెతుక్కోలేని పరిస్థితి ఏర్పడింది” అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. వరుసగా రెండోసారి ట్రోఫీని గెలుచుకోవడం జట్టు సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. జట్టు విజయం ఒక్కరి కృషి వల్ల సాధ్యపడలేదని, ఇది సమష్టి కృషికి వచ్చిన ఫలితమని సిద్ధరామయ్య అభిప్రాయప డ్డారు. ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అభిమానులందరి భాగస్వామ్యంతో ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. ఈ గెలుపు కారణంగా ఆర్సీబీ అభిమానుల ఇళ్లన్నింటిలో పండుగ వాతావరణం నెలకొందని వ్యాఖ్యానించారు. కీలక సూచనలు ఇచ్చిన పోలీసులలాగే విజయోత్సవాల సందర్భంగా అభిమానులు జాగ్రత్తగా ఉండాలని కూడా ఆయన సూచించారు. ఆర్సీబీ విజయాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ సంబరాలు జరిగే అవకాశం ఉన్నందున, పోలీసులు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. “ఆర్సీబీ విజయం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ కొన్ని సూచనలు జారీ చేసింది. అవి ప్రజల భద్రత, సంక్షేమం కోసం రూపొందించినవే. కాబట్టి అభిమానులంతా వాటిని పాటించి బాధ్యతాయుతంగా సంబరాలు జరుపుకోవాలి” అని సిద్ధరామయ్య విజ్ఞప్తి చేశారు. ఇక ఆర్సీబీ వరుసగా రెండోసారి ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. సోషల్ మీడియాలో అభిమానుల సందడి కనిపిస్తుండగా, రాష్ట్ర రాజకీయ నాయకులు కూడా జట్టును అభినందిస్తూ సందేశాలు పోస్టు చేస్తున్నారు. ఫైనల్ వేదిక మార్పుపై డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ఒకవైపు చర్చకు దారితీస్తుండగా, మరోవైపు ఆర్సీబీ విజయం కర్ణాటక క్రికెట్ అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రస్తుతం జట్టు విజయోత్సవాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆసక్తి నెలకొంది.

# ఇద్దరు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించిన టీఎంసీ



**కోల్‌కతా:** మమతాబెనర్జీ సారథ్యం లోని తృణ మూల్ కాంగ్రెస్ పార్టీ సోమవారంనాడు ఇద్దరు ఎమ్మెల్యేలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ ఎమ్మెల్యేలు సందీపన్ సహా, రితబ్రత బెన ర్జీలను పార్టీ నుంచి బహిష్కరించింది. వారి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు ప్రకటించి ంది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలకు భిన్నంగా ఇద్దరు ఎమ్మెల్యేలు కార్యక్రమాలు సాగిస్తుండటం, ప్రకటనలు ఇస్తుండటంతో వారిని పార్టీ నుంచి బహిష్కరించాలని ఏఐటీసీ క్రమశిక్షణా సంఘం నిర్ణయం తీసుకుందని రెండు వేర్వేరు నోటీసుల్లో టీఎంసీ పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. అయితే ఎమ్మెల్యేలు ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనేది ఆ నోటీసులో పేర్కొనలేదు. కాగా, పార్టీ నుంచి తమను బహిష్కరించడంపై సందీపన్ సహా, రితబ్రత బెనర్జీలు స్పందించాల్సి ఉంది. కాగా, మమతా బెనర్జీ నివాసంలో గత ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి గైర్హాజరైన 60 మంది ఎమ్మెల్యేలలో సందీపన్ సహా, రితబ్రత బెనర్జీ ఉన్నారు. సరైన విధివిధానాలు లేకుండా సమావేశం జరిపినట్టు సందీపన్ బహిరంగ ప్రకటన చేయడంతో పాటు, నకిలీ సంతకాల కేసులో అభిషేక్ బెనర్జీపై కూడా ప్రశ్నలు గుప్పించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్యేలపై టీఎంసీ తక్షణ చర్యలకు దిగినట్టు చెబుతున్నారు. రితబ్రత బెనర్జీ సీపీఎం నుంచి 2017లో టీఎంసీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఉలుబేరియా పూర్బ నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి రుద్ర ప్రసాద్ బెనర్జీపై 11,800 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. కాగా, ఎంటాలీ నియోజకవర్గం నుంచి సందీపన్ సహా ఇటీవల పోటీ చేసి బీజేపీ అభ్యర్థి ప్రియాంక టిబ్రేవాల్‌పై 34,000 ఆధిక్యంతో గెలుపొందారు.

# నిరసనలకు సిద్ధం కండి.. నేను వస్తున్నా: కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు






**ఢిల్లీ:** తాను జూన్ 6న భారత్‌కు రానున్నట్టు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోమవారం తెలిపారు. పరీక్ష నిర్వహణ లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతానని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియో రిలీజ్ చేశారు. ఢిల్లీలో చేపట్టనున్న ఈ నిరసనలో విద్యార్థులు, తన మద్దతుదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ‘మనందరం ఏకమయ్యేందుకు టైమ్ వచ్చింది. రాజ్యాంగం చూపించిన దారిలో ముందుకు సాగుతూ శాంతియుత మార్గంలో గొంతెత్తాలి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి. కలిసికట్టుగా ముందడుగు వేస్తే వాళ్లు మన మాట వినకతప్పదు’ అని చెప్పారు. ‘జూన్ 6న ఢిల్లీకి వద్దామని అనుకుంటున్నాను. ఎయిర్‌పోర్టుకు మీరందరూ రావాలి. అక్కడి నుంచి మనం పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి శాంతియుత నిరసన కార్యక్రమం కోసం అనుమతి తీసుకుందాం. జంతర్‌మంతర్ వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడదాము’ అని చెప్పారు. పరీక్ష నిర్వహణలో లోపాలు, అవాంతరాల కారణంగా విద్యార్థులు ఆందోళనలో కూరుకుపోయారని అభిజీత్ అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చేసిన కాక్రోచ్ వ్యాఖ్యల నేపథ్యంలో పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనత పార్టీ అనతి కాల ంలో ఊహించని స్థాయిలో పాప్యులర్ అయిన విషయం తెలిసిందే. అయితే, ఫేక్, బోగస్ డిగ్రీలతో న్యాయవృత్తిలోకి ప్రవేశిస్తున్న కొందరిని ఉద్దేశించే తాను ఆ వ్యాఖ్యలు చేశానని చీఫ్ జస్టిస్ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని అన్నారు. ఇక జాతీయ భద్రతా కారణాల రీత్యా కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ అకౌంట్‌ను కేంద్రం స్తంభింపజేసింది. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు విచారణ చేట్టింది..

# జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలను విడుదల చేసిన ఐఐటీ రూర్కీ

**న్యూ ఢిల్లీ :** దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో బీటెక్ ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలను ఐఐటీ రూర్కీ ఆదివారం అర్ధరాత్రి విడుదల చేసింది. అధికారిక షెడ్యూల్ ప్రకారం జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు ఫలితాలు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ, వాటిని ముందుగానే అందుబాటులోకి తీసుకొచ్చారు. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ యవముఌఇజ.ఖఏ.ఊఅలో పరిశీలించవచ్చు. ఈ ఏడాది పరీక్షలో బిహార్‌కు చెందిన శుభమ్ కుమార్ అద్భుత ప్రదర్శనతో ఆల్ ఇండియా ర్యాంక్-1 సాధించారు. మొత్తం 360 మార్కు లకు గాను 330 మార్కులు సాధించి దేశవ్యా ప్తంగా మొదటి స్థానంలో నిలిచారు. జేఈఈ మెయిన్‌లోనూ అగ్రస్థానంలో నిలిచిన శుభమ్, కోటాలో కోచింగ్ తీసుకుంటూ ఈ ఘనత సాధించారు. ఆల్ ఇండియా ర్యాంక్-2ను కబీర్ చిల్లర్ సాధించగా, జతిన్ చాహర్ మూడో స్థానంలో నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి విశాఖపట్నంలోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థి సందీప్ ఆల్ ఇండియా 5వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు. 1.79 లక్షల మంది! ఐఐటీ రూర్కీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జేఈఈ అడ్వాన్స్‌డ్-2026కు మొత్తం 1,87,389 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. వీరిలో 1,79,694 మంది



పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 56,880 మంది అర్హత సాధించగా, అందులో 10,107 మంది బాలికలు ఉన్నారు. జేఈఈ మెయిన్‌లో టాప్ 2.5 లక్షల ర్యాంకుల్లో నిలిచిన విద్యార్థులకు మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసే అవకాశం లభించింది. ఈ పరీక్షలో అర్హత సాధించినవారే దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ తదితర కోర్సుల సీట్ల కోసం పోటీపడనున్నారు. కోటా నుంచి వరుసగా మూడోసారి టాపర్‌ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల తయారీకి కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని కోటా మరోసారి తన సత్తా చాటింది. 2024లో వేద్ లాహోటి, 2025లో రజిత్ గుప్తా అనంతరం 2026లో శుభమ్ కుమార్ ఆల్ ఇండియా టాపర్‌గా నిలవడంతో కోటా నుంచి వరుసగా మూడో ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్ రావడం విశేషం. 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కోటా నుంచి 12 మంది ఆల్ ఇండియా టాపర్లు వెలువ డ్డారు. దీంతో ప్రవేశాల కోచింగ్ కేంద్రంగా కోటా మరోసారి ప్రాధాన్యం సంతరించుకుం ది. టాపర్ శు భమ్ లక్ష్యం ఐఐటీ బాంబేబిహార్‌లోని గయాకు చెందిన శుభమ్ కుమార్ సోదరి ఇప్పటికే ఐఐటీ పట్నాలో కంప్యూటర్ సైన్స్ చదువుతోంది. ఆమె స్ఫూర్తితోనే తాను ఐఐటీలో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు శుభమ్ తెలిపాడు. 11వ తరగతి మధ్యలో కోటాకు వెళ్లి సుమారు ఏడాదిన్నరపాటు కఠినంగా శ్రమించి ఈ విజయాన్ని అందుకున్నాడు. రోజుకు కోచింగ్‌తో పాటు 6 నుంచి 8 గంటలు స్వయంగా చదివేవాడినని, నిరంతర పునశ్చరణతో పాటు మానసిక స్థైర్యం కూడా విజయానికి కీలకమని శుభమ్ పేర్కొన్నాడు. భవిష్యత్తులో ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ చదవాలన్నదే తన లక్ష్యమని తెలిపాడు. కబీర్ చిల్లర్‌కు రెండో ర్యాంక్ ఆల్ ఇండియా ర్యాంక్-2 సాధించిన కబీర్ చిల్లర్ కూడా కోటాలోనే కోచింగ్ తీసుకున్నాడు. జేఈఈ మెయిన్‌లో 300కు 300 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన కబీర్, అడ్వాన్స్‌డ్‌లో రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. చిన్న చిన్న లక్ష్యాలుగా చదువును విభజించుకోవడం, తరచూ మాక్ టెస్టులు రాయడం, వాటిని విశ్లేషించుకోవడం తన విజయ రహస్యమని తెలిపాడు .కౌన్సెలింగ్‌కు రంగం సిద్ధజేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల విడుదలతో పాటు ప్రవేశ ప్రక్రియకు కూడా రంగం సిద్ధమైంది. జూన్ 2 నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఐఐటీలతో పాటు ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ), కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యాసంస్థల్లో సీట్ల కేటాయింపు ఈ కౌన్సెలింగ్ ద్వారానే జరుగుతుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పోటీ పడుతుండగా, జేఈఈ మెయిన్ ర్యాంకుల ఆధారంగా ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర సంస్థల్లో ప్రవేశాలు పొందే అవకాశం ఉంటుంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి రోల్ నంబర్, జన్మతేది, మొబైల్ నంబర్ వివరాలను నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. స్కోర్ కార్డులో అభ్యర్థి పేరు, అర్హత స్థితి, ఆల్ ఇండియా ర్యాంక్, వారీ మార్కులు, మొత్తం మార్కులు, కేటగి రీ ర్యాంక్, కట్ ఆఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయి.


# సుప్రీం కోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీల నియామకం

**న్యూ ఢిల్లీ :** భారత అత్యున్నత న్యాయస్థానంలో ఖాళీల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. సుప్రీంకోర్టుకు ఐదు గురు నూతన న్యాయమూ ర్తులను నియమి స్తూ కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇటీవలే భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం లోని సుప్రీం కోర్టు కొలీ జియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియా మకాలు ఖరారు అయ్యాయి. నూతనంగా బాధ్య తలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా.. మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది కావడం గమనార్హం. నూతన న్యాయమూర్తుల జాబితా..కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం.. సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన వారిలో జస్టిస్ శ్రీ చంద్రశేఖర్ ఒకరు. ఈయన ప్రస్తుతం బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్నారు. అలాగే జస్టిస్ షీల్ నాగు కూడా



సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఎంపిక అవగా.. ఈయన ప్రస్తుతం పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేస్తున్న జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూ కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీం కోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి. మోహనలు కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా ఎన్నికయ్యారు. కొలీజియం సిఫార్సు చేసిన ఈ ఐదుగురి నియామకంతో సర్వోన్నత న్యాయ స్థానంలో న్యాయమూర్తుల బలం మరింత పెరగనుంది. బార్ అసోసియేషన్ నుంచి నేరుగా సుప్రీం జడ్జిగా..! ఈ తాజా నియామకాల్లో సీనియర్ న్యాయ వాది వి. మోహన ఎంపిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుత జాబితాలో బార్ అసోసియేషన్ (న్యాయవాదుల విభాగం) నుంచి నేరుగా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఎంపికైన ఏకైక వ్యక్తి ఈమే కావడం విశేషం. 1988లో కోయం బత్తూరు విభాగం) నుంచి జీ నుంచి ప్రతిష్టాత్మక ఐదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థిగా ఆమె న్యాయశాస్త్ర పట్టా పొందారు. ఆ తర్వాత న్యాయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ.. సుప్రీం కోర్టుకు చెందిన దిగ్గజ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 1996లో అడ్వకేట్-ఆన్-రికార్డ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, ఢిల్లీ హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టులో స్వతంత్రంగా వకాల్తా పుచ్చుకున్నారు. తన సుదీర్ఘ కెరీర్‌లో దేశంలోనే అగ్రశ్రేణి న్యాయకోవిదులైన కపిల్ సిబల్, కేకే వేణుగోపాల్, పి. చిదంబరం, అరుణ్ జైట్లీ, అంద్యార్జునల వంటి ప్రముఖులతో కలిసి పలు కీలక కేసుల్లో పని చేశారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 2015 ఏప్రిల్ 23న సుప్రీంకోర్టు ఆమెకు ‘సీనియర్ న్యాయవాది’ హోదాను కల్పించింది. జస్టిస్ వి. మోహన నియామకంతో సుప్రీం కోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య రెండుకు చేరుకుంది. కేంద్ర నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.. ఈ ఐదుగురు నూతన న్యాయమూర్తులు త్వరలోనే సుప్రీం కోర్టులో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దేశంలో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడంలో, న్యాయప్రక్రియను వేగవంతం చేయడంలో ఈ నూతన నియామకాలు ఎంతగానో దని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

# లుధియానాలో విషాదం.. ముగ్గురు కార్మికుల మృతి



**పంజాబ్:** లుధియానాలో విషాదం చోటు చేసుకుంది. నగరంలోని ఓ పరిశ్రమలో విషవా యువు లీక్ కావడంతో ముగ్గురు కార్మికులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్ర అస్వస్థ‌కు గురయ్యారు. ఊపిరాడక ఇబ్బందులు పడిన వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాన్ని ఖాళీ చేయించి, భద్రతా చర్యలు తీసుకున్నారు. విషవాయువు ఎలా లీక్ అయిందనే విషయంపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘట నతో కార్మికుల కుటుంబాల్లో విషాదం నెలకొ ంది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, బాధ్యు లపై చర్యలు అధికారులు తెలిపారు.

# మయన్మార్ గ్రామంలో పేలుడు.. 55 మంది మృతి, 74 మందికి గాయాలు

**కౌంగ్ తాట్:** మయన్మార్‌లో జరిగిన పేలుడు ఘటనలో 55 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. షాన్ స్టేట్‌లో ఉన్న కాంగ్ తాట్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఇది చైనా బోర్డర్‌కు సమీపంలో ఉంటుంది. ఈ దుర్ఘటనలో డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారు. కౌంగ్ తాట్‌లో సుమారు 200 ఇండ్లకు నష్టం జరిగింది. సమీపంలోని పాన్ లోన్ గ్రామంలో మరో 100 ఇండ్లకు నిప్పు అంటుకున్నది. కౌంగ్ తాట్ గ్రామం టీఎన్‌ఎల్‌ఏ రెబల్స్ గ్రూపు సంస్థ ఆధీనంలో ఉన్నది. జుంటా మిలిటరీతో ఆ గ్రూపు ఫైట్ చేస్తున్నది. అయితే మైనింగ్ కోసం ఓ వేర్‌హౌజ్‌లో పెట్టిన పేలుడు పదార్థాలు పేలినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఆదివారం రోజునే సుమారు 46 మంది భౌతికదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. కానీ ప్రమాద ఘటన స్థలం వద్ద కూడా రెస్క్యూ ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# దోమలతో గూగుల్ వినూత్న ప్రయోగం.. అమెరికాలో 6.4 కోట్ల బయో దోమలు రిలీజ్

**న్యూయార్క్:** గూగుల్ సంస్థ ఓ వినూత్న ప్రయోగానికి తెరలేపింది. దోమల(ద్వారా వ్యాపించే వ్యా ధులను అరికట్టేందుకు ఆ సంస్థ పూను కున్నది . దీనిలో భాగంగా ప్రయోగశాల్లో అభివృద్ధి చేసిన సుమారు 6.4 కోట్ల బయో దోమలను అమెరికాలో రిలీజ్ చేయనున్నది. తొలుత ఈ ప్రాజెక్టును ఫ్లోరిడా, కాలిఫోర్ని యాలో చేపట్టనున్నది. దీని కోసం ప్రభుత్వం అనుమతి కోరింది గూగుల్ సంస్థ. అసలైన దోమల జనాభాను నియంత్రించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. వ్యాధికారక దోమల జనాభాను తగ్గించనున్నారు. గూగుల్ ప్లానింగ్‌కు చెందిన



అంశం ప్రస్తుతం యూఎన్ పర్యావరణ పరిరక్షణ సంస్థ(ఈపీఏ) ఆధీనంలో ఉన్నది. రాబోయే రెండేళ్లలో ఫ్లోరిడా, కాలిఫోర్నియాలో ల్యాబ్‌లో పెరిగిన మగ దోమలను వాతావరణంలోకి రిలీజ్ చేయనున్నారు. దోమల నియంత్రణ కోసం గూగుల్ సంస్థ డీబగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్టును 2014లో ఆవిష్కరించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ఆ వినూత్న ప్రాజెక్టును అప్పట్లో ప్రారంభించారు. రసాయనాలు, క్రిమిసంహారకాలపై ఆధారపడ కుండా. . సహజసిద్ధమైన బ్యాక్టీరియా వోల్‌బాచియా పిపెంటిస్ ద్వారా ప్రమాదకర దోమలను అంతం చేయాలని భావిస్తున్నారు. మగ దోమలకు ఆ బ్యాక్టీరియాను ఎక్కిస్తారు. ఆ తర్వాత వాటిని అడవుల్లోకి రిలీజ్ చేస్తారు. అయితే ఆడ, మగ దోమలు కలిసిన తర్వాత వచ్చే గుడ్లు ఫలదీకరణ చెందవని గూగుల్ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇక పదేపదే ఈ ప్రయోగం చేపట్టడం వల్ల వ్యాధికారక దోమల జనాభా తగ్గించే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కేవలం ఆడ దోమలు మాత్రం మనుషులను కుడుతుంటాయి. ఇక అడవుల్లోకి రిలీజ్ చేసిన మగ దోమలు మనుషులను కుట్టవు. అంటే ఈ ప్రయోగం వల్ల దోమల నుంచి సంభవించే అని గూగుల్ సంస్థవిడుదల చేయనున్నారు.

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంత సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం



కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్‌ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

---

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**• ఆమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**



**వాషింగ్టన్,జూన్1:** శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్ లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ÷టైర్స్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి. హర్మూజ్‌ను నియంత్రించాలంటే ఇరాన్ ఖేష్మ్ మిసైల్ సిటీని కూడా ధ్వంసం చేయడం అమెరికాకు చాలా ముఖ్యం. ఇక్కడ అండర్‌గ్రౌండ్ సిటీలో యాంటీ షిప్ క్రూజ్ క్షిపణులు ఉన్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు. గడా 380, హెచ్‌వై-2 సిల్క్‌వార్మ్‌ను ఇరాన్ ఇక్కడ సిద్ధంగా ఉంచింది. ఇక బాలిస్టిక్ క్షిపణుల్లో 800 కిలోమీటర్ల రేంజ్ ఉన్న ఖియామ్-1, ఖైబర్ షెకన్, ఫుద్ర, ఎమాద్ మిసైల్స్‌ను భద్రపర్చింది. వీటితోపాటు వేగంగా దాడి చేసే స్పీడ్‌బోట్స్, తీరప్రాంత క్షిపణి బ్యాటరీలు కూడా ఉన్నాయి.

---

## ముగిసిన ఐపిఎల్ - 2026 సంబరం

**వరుసగా రెండోసారి కప్పు ఆరయల్స్ వశం**

**కొత్త క్రికెటర్ల ప్రతిభను వెలికితెచ్చిన ఐపిఎల్**



**న్యూఢిల్లీ,జూన్1:** దాదాపు రెండునెలల పాటు సాగిన ఐపిఎల్ 2026 సంబరం ముగిసింది. ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా యువ క్రికెటర్లు ఎంతోమంది తమ సత్తా చాటారు. వైభవ్ సూర్యవంశీ లాంటి వారు భవిష్యత్ ఇంటియా టీమ్‌కు తురుపుముక్కలా కనిపించినట్లే. దాదాపు రెండున్నర నెలల పాటు అభిమానులు సమ్మర్ ఎంజయ్ చేశారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ ఫైల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘన విజయం సాధించింది. వరుసగా రెండో సారి ఐపీఎల్ ట్రోఫీ సాధించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో గుజరాత్ టైటాన్స్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2026 ఫైల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు.'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్‌లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్‌కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్‌ను గమనిస్తూ ఉంటాను. నెట్స్‌లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్‌లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరుసగా రెండో కప్పును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. ÷నైల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్‌ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్‌గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ ఈసారి అంచనాలు ఉన్నప్పటికీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం. తొలి మ్యాచ్ నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మేం ఎక్కడికి వెళ్లినా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం ఏం చేసినా తక్కువే. ఈ సలానూ కప్ నమ్దు.. ఈ సారి కూడా ట్రోఫీని అభిమానులకే అంకితం చేస్తున్నా' అని పాటీదార్ వెల్లడించాడు. ఇదిలావుంటే వరుసగా రెండో టైటిల్ సాధించిన ఆర్సీబీ జట్టుకు, ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి కర్నాటక కాబోయే సిఎం శివకుమార్ అభినందనలు తెలిపారు. జట్టు అద్భుత ప్రదర్శనతో మరోసారి ఛాంపియన్‌గా నిలవడం కర్ణాటక ప్రజలకు గర్వకారణమని ప్రశంసించారు. విరాట్ కోహ్లీ వేగవంతమైన అర్ధశతకంతో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును గెలిపించాడు. అయితే ఐపీఎల్ ÷నైల్ వేదికపై కర్ణాటక కాబోయే శివకుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్సీబీ ఫ్యాన్స్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సింది. కొన్ని కారణాల వల్ల మ్యాచ్‌ను మరో వేదికలో నిర్వహించారు. ఆర్సీబీ అభిమానులకు అన్యాయం జరిగింది. దీనిపై ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు' అని శివకుమార్ పేర్కొన్నారు.

---

## కొనసాగుతున్న ఎండల తీవ్రత

**- పలు జిల్లాల్లో గతేడాది కన్నా మిన్నగా ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్,జూన్1:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రుతపవనాలు జాడ ఇంకాలేదు. ఈ క్రమంలో అనేక జిల్లాల్లో ఎండల తీవ్రత పెరిగింది. నిరుటితో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. 22 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి ప్రతాపంతో నిప్పుల కుంపటిగా ఉన్న రాష్ట్రం ఒక్కసారిగా వాతావరణం సాయంత్రం మారింది. ఆదిలాబాద్ జిల్లా రైతులు మార్కెట్ యార్డులో పోసిన జొన్నలు తడిసి ముద్దయ్యాయి. మంచిర్యాల జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు పదిరోజుల్లో ప్రవేశించనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రుతుపవనాలు జూన్ 10 నుంచి 12 తేదీల మధ్య రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నదని అంచనా వేస్తున్నది. వచ్చే నాలుగైదు రోజుల్లో కేరళతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాలు రుతుపవనాల ప్రవేశానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్టు వెల్లడించింది. వచ్చే నాలుగు రోజులు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని స్పష్టం చేశారు.

---

## ముమ్ముందు వర్షాభావ పరిస్థితులు

**- నీటిని పొదుపుగా వాడుకోవాలన్న మంత్రి**

**రాజమహేంద్రవరం,జూన్1:** వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముందుగానే నాట్లు వేసుకొని పంటలను రక్షించుకోవాలని రైతులకు మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. ముందస్తు నీటి విడుదలతో త్వరగా పంట చేతికి వస్తోందని, దీంతో నష్టాల బారి నుంచి రైతు గట్టెక్కవచ్చాన్నారు. నీటిని పొదుపుగా వాడుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజ్ నుంచి ఖరీఫ్ సీజన్ సాగునీటిని విడుదల చేసినందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. రైతుల సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతులకు మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు.

ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

ఇదిలావుంటే దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. సాగులో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ధాన్యాన్ని కల్లాల కు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా ఛార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి.

# విధి నిర్వహణ రాణిస్తే గుర్తింపుతో పాటు రివార్డులు వస్తాయి



● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్, :** విధి నిర్వహణలో రాణిం చే సిబ్బంది శాఖపరమైన గుర్తింపుతో పాటు రి వార్డులు వస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బంది సూచించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ సిబ్బంది శాఖపరమై న సమస్యలపై పోలీస్ అధికారులు ఏర్పాటు చే సిన దర్బార్ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీజాయితీతో పనిచే యాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్నదే కోన సాగించాలని, ప్రభుత్వం అంటే ముందుగా గు ర్తుకు వచ్చేది పోలీసులని, కావున పోలీసులు చేసే ప్రతి పని ప్రజలు గమనిస్తారని, అదే వి ధంగా ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్ర భావం అధికంగా వుందని దీని కారణంగా పోలీసులు తప్పు చేసిన, చేయకున్న సోషల్ మీడియా ద్వారా పోలీసుల వ్యతిరేకంగా ప్రచా రం జరుగుతుందని ఇది దృష్టిలో వుంచుకోని ప్రతి పోలీస్ అధికారి జాగ్రత్తగా పనిచేయాల ని నిరంతరం కష్టపడి విధులు నిర్వర్తించడమే కాకుండా చేసే విధులను క్రమశిక్షణతో నిర్వ హించాలని లేకుంటే ప్రజల్లో పోలీసుల పట్ల తప్పుడు సంకేతాలు పోతాయని మీకు ఎద్దైన శాఖపరమైన లేక వ్యక్తిగత సమస్యలు వుంటే తన దృష్టి రా వాలని, వీలైనంత వరకు పరిష్క రించేందుకు కృషి చేస్తానని పోలీస్ కమిషనర్ తెలిపారు.

అనంతం ఖైదీల ఎస్కాట్, ఇంక్రీమెం ట్లు, విశ్రా ంతి గదులుతో పాటు పలు శాఖపర మైన సమ స్యలు పోలీస్ సిబ్బంది పోలీస్ కమిష నర్ దృష్టి కి తీసుక వెళ్ళారు.

ఈ సమావేశంలో అ దనపు డిసిపిలు రవి, సురే ష్కుమార్, శ్రీనివాస్, ఏసిపి నాగయ్య, అంత య్య, సురేంద్ర, పరి పాల ధికారి సంపత్ కు మార్ ఆర్.ఐలు సర్వర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్, చ ంద్రశేకర్, సూపరిం టెండెంట్లు యాకుబ్ బా బా, సంధ్య, వహిద్ పాషాతో పాటు ఆర్.ఎ స్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు



● మాట ఇచ్చి చేతల్లో చూపుతున్నాం.

● త్వరలోనే రెండో దశ ఇండ్ల మంజూరు.

**పెద్దపల్లి జిల్లా, :** సుల్తానాబాద్ మండ లం భూపతిపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం రో జున అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన గౌరవ తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజ యరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడు తూ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉంద న్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన లో ఇండ్లు మంజూరి చేయకుండా పేదలు అ న్యాయానికి గురయ్యారని అన్నారు. ఎన్నికల మే నిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అ ర్హులైన అందరికీ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం చేతల్లో చూపే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశా రు. ఈ జూన్ మాసంలో రెండవ దశ ఇండ్ల మ ంజూరు జరుగుతుందని తెలిపారు. ప్రతినియో గ వర్గానికి 1500 నుండి 2000 లోపు వచ్చే ఇండ్లను అర్హులైన అందరికీ మంజూరు చేస్తామ ని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణాలకు లబ్ధిదా రులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి న ఘనత దేశంలో ఒక్క రేవంత రెడ్డి ప్రభుత్వా నికి దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి గా పేదలు, రైతుల పక్షపాతి అని చెప్పారు. అలాగే, గతంలో ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తి గా నిర్మించుకున్న వారికి, స్లాబ్ వేసుకొని వారికి కొత్తగా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. పేద లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని ఆయన కోరారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు, మరోవైపు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పా లనలో దూసుకు వెళ్తోందని విజయ రమణారా వు గారు అన్నారు.సుల్తానాబాద్ మండలం రూ రల్ గ్రామాల్లో 770 ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించకపోవడం తో అధికారులు రద్దు చేశారని చెప్పారు. ఇందు లో 140 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగి లిన వాటిలో 90 శాతం పూర్తికా వస్తున్నాయని చెప్పారు. నెలన్నర రోజుల్లోగా అన్ని ఇండ్లకు ప్రారంభోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,పలు గ్రా మాల సర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు స్థా నిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు,కార్యకర్తలు మరియు హౌసింగ్ డీఈఈ, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

## లిమాధవరావును పరామర్శించిన మండల అధ్యక్షుడు"



**రాయపర్తి, :** రాయపర్తి మండలం, కొ త్తూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు గద్దె మాధవరావు గారి తండ్రి కీ,,శే,,గద్దె హనుమయ్య గారి దశదినకర్మ సంద ర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎం సి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మ ండల ముఖ్య నాయకులు రెంటాల గోవర్ధన్ రె డ్డి, మచ్చ రమేష్, చెవ్వ కాశీనాదం, కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పడి నరసిం హారావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కందిక ట్ల యాకయ్య,భూక్యా పరమేష్, నాయకుడు సో మ్లా నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొడకండ్ల, :** కొడకండ్ల మండల కేంద్ర ంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అయిన ఇం దిరమ్మ ఇండ్ల కింద నిర్మించుకున్న నూతన గృ హాల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండి గౌషియా స ర్వర్, ఈదుల స్పందన నరేష్, కొలిపాక వెంక న్న, గార్ల కుటుంబాలకు చెందిన నూతన గృహా లను సందర్శించిన ఎమ్మెల్యే గారు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆన ందాన్ని పంచుకున్నారు. పేద ప్రజలకు సొంతిం టి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని, ఇందిర మ్మ ఇండ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు స ంతోషంగా జీవనం ప్రారంభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించాలంటే సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, ప్రభు త్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంద న్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభు త్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు మరి యు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి



● రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా కొను గోళ్లు చేపట్టాలి.

● ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలె క్టర్.

**జనగామ జిల్లా, :** సోమవారం, జిల్లా లోని లింగాల ఘనపురం మండలంలోని నెల్లు ట్ల, నవాబుపేట, వడ్డిచర్ల గ్రామ పంచాయతీల పరిధిలో గల ఐకేపీ, పీ ఏసీఎస్ ధాన్యం కొను గోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమా ర్ గారు సందర్శి ంచి, ఆకస్మికంగా తనిఖీ ని ర్వహించారు. ఈ సం దర్భంగా ధాన్యం కొను గోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు ఎన్ని లారీలు, ట్రాక్టర్లు ధాన్యం తరలి ంచాయి? ఏ సమయం లో ఏ మిల్లుకు పంపించారు? ట్రక్ షీట్లో వివ రాలు సక్రమంగా నమోదు చేశారా? అనే అం శాలపై ఆరా తీశారు. అలాగే ఇప్పటివరకు ఎ న్ని ఓపీఎంఎస్ ఎంట్రీలు పూర్తి చేశారో కేం ద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నా రు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వ హించాలని సూచించారు. ప్రతి మిల్లుకు ఏ స మయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్ప టివరకు మొత్తం ఎన్ని లారీలు, డీసీఎ ంలు, ట్రాక్టర్లు వెళ్లాయో, ట్రక్ షీట్లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపా రు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కళ్లాల్లో ధా న్యం నిల్వ లో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమో దయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చే యాలని ఆదేశించారు. అలాగే ధాన్యం రవా ణా ఆలస్యం కాకుండా ట్రక్కులు, డీసీఎంలు, ట్రాక్ట ర్ల ద్వారా వేగంగా తరలించాలని, లక్ష్యం గా ని ర్ణయించిన రవాణా ప్రక్రియను పూర్తి చే యాల ని సూచించారు. ధాన్యం నిల్వ కాకుండా కేం ద్రాల నిర్వహణ సమర్థంగా ఉండాలని సూ చిం చారు. ఈ నేపథ్యంలో రైతులతో మాట్లాడిన కలె క్టర్ గారు, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కొ నుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్య వేక్షిస్తూ వేగవంతమైన చర్యలు కొనసాగుతు న్నా యని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు.

## ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం



● మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం

**ములుగు జిల్లా, :** ప్రకృతి పరిరక్షణే ప్ర గతి ప్రణాళిక లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కల ను నాటి ప్రకృతిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టరేట్ సమావేశ మ ందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారు , జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనాతో కలిసి హాజర య్యారు.

## "ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, సంరక్షించాలిలి



● జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** వాతావరణ సమతు ల్యత పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బా ధ్యతగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించా లని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపుని చ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రో జుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాల లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల స ముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవార ం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జి ల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికా రులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి నీటిని పోశారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంర క్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు, భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా ని ర్వహించాలని సూచించారు.

కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాల ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవ సాయ అధికారి అఫ్జ ల్ బేగం, జిల్లా పంచా యతీ అధికారి షరీఫ్ఫుద్ది న్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పా షా, అటవీ శాఖ అధికారు లు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



● జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

**జనగామ, :**

తెలంగాణ ఆవిర్భావ దినో త్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు పేర్కొన్నా రు. ఈ నెల 2వ తేదీ జిల్లా సమీకృత కలెక్టర్ కా ర్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను డీసీపీ రాజ మహేంద్ర నాయక్ గారితో కలిసి జి ల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గారు పరి శీ లించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గారు ప్రతి ఒక్కరికి తె లంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తె లియజేశారు.

ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, వేదిక, అతి థుల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, తదితర అంశా లను కలెక్టర్ గారు క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధు లు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అ న్ని మౌలిక సదుపాయాలు అ ందుబాటులో ఉం డేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలు విజయ వంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ గారు స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల ముగింపు నేపథ్యంలో భక్తుల రద్దీ



● వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్ర త్యేక పూజలు.

● ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఎ ేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు, హాస్టళ్లకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివా రిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆల యానికి తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తు లు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషే కం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య క ల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లిం గార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అం దజేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శ నం, కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తా గునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను ఆదేశించా రు. అలాగే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలి ంచి, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అ ధికారులకు సూచించారు. క్తుల రద్దీ మధ్య ఆల య అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏ ర్పాట్లు చేయడంతో భక్తులు స్వామి వారిని ప్రశా ంతంగా దర్శించుకుని తమ మొక్కులు చెల్లిం చుకున్నారు.

## పరకాల జిజెసి ఎఫ్ ఎ సి ప్రిన్సిపాల్గా మహిపాల్ రెడ్డి



**పరకాల, :** పరకాల లోని ప్రభుత్వ జూ నియర్ కళాశాల ప్రిన్సిపాల్గా విధులు నిర్వహి స్తున్న కె సంపత్ కుమార్ పదవి విరమణ అయి నా సందర్భంగా ఆయన స్థానంలో సోమవారం ఎఫ్ ఎ సి ప్రిన్సిపాల్ గా టి.మహిపాల్ రెడ్డి బా ధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా అధ్యాపకు లు ఆయను శాలువాతో సత్కరించి అభినందన లు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ టి. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలను పాటిస్తూ, అధ్యాపకులు, తల్లిదండ్రు ల సహకారంతో కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.కళాశాలలో విద్యార్థుల అడ్మి షన్లను తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ త మ బాధ్యతగా భావించి కృషి చేయాలని సూచిం చారు..ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు లు, ఆధాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## బదిలీపై వెళుతున్న సారంగాపూర్ గ్రామ కార్యదర్శి కృష్ణ కు వీడ్కోలు సన్మానం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి :** సారంగాపూర్ మండలం లోని సారంగాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్తున్న కృష్ణ మొదటీ సారిగా నాగపూర్ తండా లో మూడు సంవత్సరాలు సారంగాపూర్ లో ఒక సంవత్సరం పాటు పనిచేసి బదిలీపై బాసరలోని మండలంలోని కిరుగులు గ్రామానికి బదిలీపై వెళ్లారు. వారిని సర్పంచ్ కునేరు భూమన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ సారంగాపూర్ గ్రామపంచాయతీకి వారు చేసిన సగరిగేషన్ షెడ్ తడి చెత్త పొడి చెత్త నిర్వహించడంపై ఉత్తమ సెక్రటరీ జిల్లా స్థానం దక్కడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.గ్రామ అభివృద్ధి లో భాగంగా రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు పనుల్లో చురుగ్గా పనిచేశానని మరియు నిరంతరం పర్యావరణం పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడం.ప్లాస్టిక్ రహిత గ్రామాన్ని తీర్చిదిద్దడంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కరోబార్ ఉమా మహేష్, ఆశన్న వార్డు సభ్యులు మల్లేష్ సత్యనారాయణ, సాయి, దినేష్, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భీమారం మండల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు జిల్లాల పర్యటన నేపథ్యంలో, భీమారం మండల పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ అరెస్టులు ముందు జాగ్రత్త చర్యగా చేపట్టినట్లు తెలుస్తోంది.అదుపులోకి తీసుకున్న వారిలో చెన్నూర్ నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ భూక్య రాజ్ కుమార్ నాయక్, ధర్మారం సర్పంచ్ దాసరి మాణిదీపక్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారని తెలిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై గళమెత్తిన వారిని అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేదంటే తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, ఈ అరెస్టులపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డ్ ఇవ్వాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులు..



**గోదావరిఖని ఆర్సీ :**సోమవారం స్థానిక పెద్దపెల్లి ప్రజా వాణి లో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి,వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని జర్నలిస్టులు,వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఆర్ఎన్ఐ,ఎం.ప్యానల్ లిస్టులో ఉండి,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.
దీనికి కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించినారు.
ఈ కార్యక్రమములో పాల్గొన్న జర్నలిస్టులు కనుకుంట్ల రమేష్, మామిడి స్వామి,అశోక్, నవీన్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహా సభలకు ఆహ్వానం..



**రాజమండ్రి**
ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 6,7 తేదీలలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరగబోయే 7 ప్రపంచ తెలుగు మహా సభలకు హనుమకొండకు చెందిన ప్రముఖ చిత్రకారిణి, కవయిత్రి, విద్యావేత్త, సామాజిక వేత్త ఐన డాక్టర్ మంజుల సాగంటికి ఆహ్వానం అందింది... ఈ మేరకు ఆమె కుంచె నుండి జాలు వారిన చిత్రాలు ప్రదర్శన లో పాలు పంచుకోబోతున్నాయని అలాగే తనకు ఉన్న తెలుగు పట్ల ఉన్న అమితమైన అభిమానం తో రాసుకున్న తన కవితలు వినిపించనున్నారని ఈ అవకాశం రావడం తనకు సంతోషాన్ని కలిగించిందని, ఈ సందర్భంగా నిర్వాహకులు కత్తిమండ ప్రతాప్, ఈశ్వరి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిల్టర్ బెడ్ ల వద్ద సెక్యూరిటీ పెంచి, తగిన పనిముట్లు ఇవ్వాలి

**హైదరాబాద్:** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ ఆగిటి.రాజకుమార్ మరియు పిట్ కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యల పైన దేవి.కుమార్ గారు, రాకేష్ గార్లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి.రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి లు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ కార్మికులపై చిన్న చూపు తగదని ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ ల వద్ద సరైన సెక్యూరిటీ లేకపోవడం మూలంగా దొంగలు గుంపులుగా వస్తున్నారని, ఈ మధ్య దొంగతనాలు జరగడం వలన డ్యూటీలో ఉన్న పంపు డ్రైవర్లు భయాందోళనకు గురవుతున్నందున సెక్యూరిటీ సిబ్బందిని పాత పద్ధతిలో కొనసాగించాలని మరియు సూపర్వైజర్ల కొరత ఉన్నందున మరొక సూపర్వైజర్ను నియమించాలని, వాల్వ్ మెన్ ప్రమోషన్ వచ్చిన వారికి ఇప్పటివరకు రెంచ్ పానలు ఇవ్వలేదని, ఫిట్టర్లకు టూల్స్ ఇవ్వాలని, రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అవుట్డోర్లో పనిచేస్తున్న వాల్వ్ మెన్ ఇతర సిబ్బందికి రేయిన్ కోట్లను ఇవ్వాలని, పాత వాల్వు ఛాంబర్ లన్నింటినీ మరమ్మత్తులు చేసి ఇసుకతో నింపాలని, యాక్టింగ్ ప్యానెల్ లిస్టును డిస్ప్లే చేసి ప్రమోషన్లను ఇవ్వాలని,కొత్త పనిముట్లు చెమ్మస్, సబ్బల్లు వంటివి ఇవ్వాలని అన్నారు.ఈ సమస్యలన్నింటినీ త్వరలో జిఎం గారి



దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కమిటీ సభ్యులు సివిల్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు బోనాల.మహేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసబోయిన. కుమారస్వామి, కే.శ్రీని వాస్, పినగాని.శంకర్,ఆవాల.రాజశేఖర్ రెడ్డి, పంజా.ప్రవీణ్, జి.కరుణాకర్ మరియు ఇతర వాల్వ్ మెన్, పంపు డ్రైవర్లు, ఇతర కార్మికులు ఉన్నారు.

## ఈ ఆహారాలు శక్తిని అందించేవిగా అనిపిస్తాయి.. కానీ వాస్తవానికి జరిగేది వేరే.. ఎలాగంటే..?


రోజంతా ఉత్సాహంగా ఉండాలని అందరూ కోరుకుంటారు. అయితే రోజూ తీసుకునే కొన్ని ఆహార పదార్థాలే తెలియకుండానే శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. మొదట్లో ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించినట్లు అనిపించినప్పటికీ, కొంతసేపటికే అలసట, నిస్సత్తువ, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి మళ్లీ తగ్గించే ఆహారాలు శక్తిని నిలకడగా ఉంచలేవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శక్తి స్థాయిలను తగ్గించే కొన్ని ఆహార పదార్థాల గురించి వారు వివరిస్తున్నారు.పండ్ల రసాలు..పండ్ల రసాలు ఆరోగ్యకరమైన ఎంపికగా కనిపించినప్పటికీ, వాటిలో ఫైబర్ లేకపోవడం వల్ల శరీరంలో చక్కెర వేగంగా శోషణ వేగంగా జరుగుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, కొద్దిసేపటికే వేగంగా తగ్గిపోతాయి. ఫలితంగా అలసట, నీరసం అనిపిస్తాయి. అందుకే జ్యూస్‌లకు బదులుగా సంపూర్ణ పండ్లను తీసుకోవడం శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతాయి. కాఫీ లేదా టీ వంటి కెఫీన్ పానీయాలు తాత్కాలికంగా చురుకుదనాన్ని పెంచినప్పటికీ, తరచూ వాటిపై ఆధారపడటం ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఎక్కువసార్లు కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరంలోని సహజ శక్తి చక్రం దెబ్బతిని, కొంతకాలానికి మరింత అలసటను కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల కెఫీన్‌ను పరిమిత మోతాదులోనే తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.తెల్ల బియ్యం, ఎనర్జీ డ్రింక్స్..క్రీమీ పాస్తా లేదా అధిక పరిమాణంలో తెల్ల బియ్యంతో చేసిన భోజనాలు జీర్ణం కావడానికి శరీరం ఎక్కువ శక్తిని వినియోగించాల్సి వస్తుంది. దీంతో భోజనం చేసిన వెంటనే నిద్రమత్తు, బద్ధకం, శక్తి లోపం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా వీటిలో ఫైబర్, ప్రోటీన్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం కోల్పోయే అవకాశం



ఉంటుంది. షుగర్ ఫ్రీ అని లేబుల్ చేసిన ఎనర్జీ డ్రింక్స్ కూడా ఎప్పుడూ ఆరోగ్యకరమైనవిగా ఉండవు. వీటిలో ఉండే కృత్రిమ తీపి పదార్థాలు, ఉత్తేజకాలు జీవక్రియలపై, నిద్రపై ప్రభావం చూపిస్తాయి. మొదట్లో శక్తిని ఇచ్చినట్లు అనిపించినప్పటికీ, తరువాత అలసట, అసౌకర్యాన్ని కలిగించే అవకాశముంటుంది. దీర్ఘకాలంలో ఇవి సహజ శక్తి నియంత్రణ వ్యవస్థను కూడా దెబ్బతీస్తాయి.బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు..బిస్కెట్లను త్వరగా తినడానికి సులభమైన చిరుతిండిగా చాలామంది ఎంచుకుంటారు. అయితే వీటిలో సాధారణంగా మైదా, అధిక చక్కెర ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి, వెంటనే తగ్గించడంతో తాత్కాలిక శక్తి మాత్రమే అందిస్తాయి. ఫలితంగా మళ్లీ ఆకలి, అలసట త్వరగా వచ్చేస్తాయి. అందువల్ల బిస్కెట్లకు బదులుగా ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆరోగ్యకరమైన చిరుతిండ్లను ఎంచుకోవడం మంచిది. శక్తి తగ్గడానికి ఈ ఆహారాలను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, వాటి వినియోగంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. రోజువారీ ఆహారంలో చిన్న మార్పులు చేయడం ద్వారా శక్తి స్థాయిలను మెరుగుపరుచుకోవడంతోపాటు రోజంతా చురుకుగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

## నిద్ర లేమి వల్ల చురుగ్గా ఉండలేకపోతున్నారా.. అయితే ఈ సూచనలను పాటించండి..

ఒక్క రాత్రి సరిగా నిద్రపోకపోయినా మరుసటి రోజు శరీరం బరువుగా అనిపించడం, ఆలోచనలు మందగించడం, చిన్న పనులు కూడా కష్టంగా అనిపించడం సాధారణమే. మెదడు పూర్తిగా కోలుకోవడానికి మంచి నిద్రకు ప్రత్యామ్నాయం లేకపోయినా, కొన్ని ఆహారాలు, పోషకాలు నిద్రలేమి వల్ల కలిగే ప్రభావాన్ని కొంతవరకు తగ్గించి మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి తగినంత విశ్రాంతి లభించని రోజుల్లో సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక స్పష్టతను పెంచుకోవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా నీరు, కాఫీ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కొన్ని పోషక పదార్థాలు మెదడుకు అదనపు మద్దతును అందిస్తాయి. నిద్రలేమి తర్వాత మెదడు పనితీరును మెరుగుపరచేందుకు క్రియాటిన్ ఉపయోగపడు తుందని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా కండరాల ఆరోగ్యం, మెదడు పనితీరుకు మద్దతుగా క్రియాటిన్ తీసుకునే వారు నిద్ర సరిగా లేని రోజుల్లో అదనపు మోతాదు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే దీనిపై మరిన్ని పరిశోధనలు అవసరమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ప్రోటీన్లు ఉండే



ఆహారాలు..నిద్రలేమి సమయంలో శరీరాన్ని తగినంత హైడ్రేట్‌గా ఉంచడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా క్రియాటిన్ తీసుకునేవారిలో శరీరానికి మరింత నీటి అవసరం ఉంటుంది. అందువల్ల రోజంతా తగినంత నీరు తాగడం ద్వారా అలసటను తగ్గించుకోవచ్చు. బ్లూబెర్రీలు మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల రోజంతా చురుకుదనం కొనసాగించడానికి సహకరిస్తుంది. మెదడు పనితీరుకు విటమిన్ డి, బి-విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే మల్టీవిటమిన్‌లతోపాటు ఒమేగా-3లు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.బ్లాక్ కాఫీ..బ్లాక్ కాఫీ కూడా నిద్రలేమి తర్వాత మెదడును చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది. కాఫీలోని కెఫీన్ అప్రమత్తతను పెంచడమే కాకుండా, ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాల పనితీరుకు మద్దతునిస్తాయి. దీంతో స్పందన వేగం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడతాయి. అయితే ఈ ప్రయోజనాలు ముఖ్యంగా బ్లాక్ కాఫీతోనే ఎక్కువగా కనిపిస్తాయని, చక్కెర లేదా పాలు కలపడం వల్ల కొంత ప్రభావం తగ్గే అవకాశం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ఈ చిట్కాలన్నీ తాత్కాలికంగా మాత్రమే సహాయపడతాయని, మంచి నిద్రకు ఇవి ప్రత్యామ్నాయం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం, మెదడు పూర్తిగా కోలుకోవడానికి నాణ్యమైన నిద్రే అత్యంత ప్రభావవంతమైన మార్గం. అందువల్ల నిద్రలేమి తరచూ ఎదురైతే జీవనశైలిలో మార్పులు చేసుకుని సరిపడా విశ్రాంతి తీసుకోవడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి.. భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు

భారతీయ స్టాక్ మార్కెట్ల సోమవారం నాటి ట్రేడింగ్ తీవ్ర నిరాశ మిగిల్చింది. ఉదయం పూట అంతర్జాతీయ మార్కెట్ల మద్దతుతో 500 పాయింట్లకుపైగా లాభపడి సరికొత్త రికార్డుల వైపు పయనిస్తుందనుకున్న దలాల్ స్ట్రీట్.. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి పూర్తిగా బేరిష్ జోన్‌లోకి జారుకుంది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి ఒక్కసారిగా తీవ్రం కావడంతో మార్కెట్లు తమ లాభాలన్నింటినీ కోల్పోయి భారీ నష్టాలను చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్‌ఎన్ఎస్ఇ నిఫ్టీ రెండు సూచీలు కూడా నష్టాల్లోనే స్థిరపడ్డాయి.ఉదయం 23,700 మార్కును తాకిన నిఫ్టీ ముగింపు సమయానికి పతనమై 23,400 స్థాయి కంటే దిగువన ముగిసింది.సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పతనమైంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత మార్కెట్ ఇంతలా



కుప్పకూలడానికి ప్రధానంగా పశ్చిమాసియా పరిణామాలు కారణమయ్యాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతున్నాయనుకుంటున్న తరుణంలోనే, ఇరు దేశాలు పరస్పరం దాడులు చేసుకోవడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. ఇరాన్ రాడార్, డ్రోన్ కేంద్రాలపై అమెరికా దాడులు చేయగా.. దానికి ప్రతిగా కువైట్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణి దాడులు చేసినట్లు వచ్చిన వార్తలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురిచేశాయి.ఈ యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ (ముడిచమురు) ధరలు బ్యారెల్‌కు 93 డాలర్ల మార్కును తాకడం ద్రవ్యోల్బణ భయాలను మరింత పెంచింది. దీనికి తోడు గత శుక్రవారం ఏకంగా 21,000 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించిన విదేశీ పెట్టుబడిదారులు (ఖీ××ం), ఈ రోజు మధ్యాహ్నం తర్వాత కూడా లార్జ్-క్యాప్ షేర్లలో తమ అమ్మకాలను ఉధృతం చేశారు.

# ట్రోఫీని అభిమానులకు అంకితం



## - ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026 ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఆర్సీబీ వరుసగా రెండో టైటిల్ సాధించింది. అయితే మ్యాచ్ తర్వాత ఆర్సీబీ కెప్టెన్ పటీదార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ గెలవడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని అన్నాడు. అలాగే తాము ఎక్కడికి వెళ్లినా అండగా నిలిచిన అభిమానులకు ఈ ట్రోఫీని వారికే అంకితం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించాడు. ఈ సాలా కప్ నమ్దు అని నినాదం చేశాడు. ఐపీఎల్ 2026లో విజేతగా నిలిచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రెండో ఐపీఎల్ టైటిల్ దక్కించుకుంది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో గెలిచి ఈ ఫీట్ సాధించింది. రజత్ పటీదార్ సారథ్యంలోనే ఆర్సీబీ ఈ టైటిల్స్ సాధించడం గమనార్హం. గతంలో విరాట్ కోహ్లీ, డేనియల్ విటోరీ, అనిల్ కుంబ్లే, ఫాఫ్ డుప్లెసిస్, రాహుల్ ద్రావిడ్ లాంటి స్టార్‌లకు సైతం సాధ్యం కాని టైటిల్‌ను పటీదార్ అందించాడు. ఇక ఐపీఎల్ 2026 ఫైనల్ తర్వాత మాట్లాడిన ఆర్సీబీ కెప్టెన్ కీలక కామెంట్స్ చేశాడు. ఈ సీజన్‌లో తమ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నాడు."వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకోవడం సంతోషంగా ఉంది. ఫైనల్ కోసం ఇక్కడికి (అహ్మదాబాద్) వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడు ప్రదర్శించాం. ఈ విజయంపై ఏం మాట్లాడాలో కూడా నాకు అర్థం కావడం లేదు. టాస్ గెలిస్తే ఏం చేయాలనే దానిపై ముందు నుంచి క్లారిటీతో ఉన్నాం. మా ప్లాన్ ప్రకారమే నిర్ణయాలు తీసుకున్నాం. ఇక్కడ ఛేజింగ్ ఈజీగా ఉంటుందని భావించి, టాస్ నెగ్గాక బౌలింగ్ ఎంచుకున్నాం" అని పటీదార్ అన్నాడు. "ఈ సీజన్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఫైనల్‌లోనూ గుజరాత్ టైటాన్స్‌లో టాప్-3 బ్యాటర్లను ఔట్ చేస్తే.. మేం మ్యాచ్‌లో పట్టుసాధించొచ్చని భావించాం. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, రసిక్ సలామ్ దార్.. అదే చేసి చూపించారు. ఈ ముగ్గురు ఈ సీజన్‌లో చాలా ప్రభావం చూపించారు. వారే కాదు మా జట్టులోని ప్రతి ఒక్కరు చక్కగా రాణించారు. రెండోసారి టైటిల్ అందుకోవడం బాగుంది. నిజానికి గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ, ఈసారి అలాంటి పరిస్థితి లేదు. అంచనాలు ఉన్నాయి, కానీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం" అని ఆర్సీబీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు. "మేం ఎక్కడికి వెళ్లినా మా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం మేం ఏం చేసినా తక్కువే. ఈ సాలా కప్ నమ్దు. గతేడాది మాదిరిగానే ఈసారి కప్పును కూడా వారికే అంకితం చేస్తున్నాం" అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు. కాగా పటీదార్ ఈ సీజన్‌లో కెప్టెన్‌గానే కాకుండా ఆటగాడిగా కూడా అదరగొట్టాడు. కీలక సమయాల్లో రాణించాడు. 14 ఇన్నింగ్స్‌లలో 501 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే..

అవార్డులన్నీ వైభవ్ సూర్యవంశీకే.. యూనివర్శల్ బేబీ బాస్‌గా పేరొందిన వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో పెను విధ్వంసం సృష్టించాడు. 2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ 35 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసి ఇండియన్‌గా నిలిచాడు. ఈ ఏడాది కూడా సిక్సర్ల మోత మోగించి రికార్డులన్నీ బద్దలుకొట్టాడు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2026 బ్యాటింగ్ అవార్డులన్నీ సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ 16 మ్యాచ్‌లు ఆడి 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఒక సెంచరీతో పాటు ప్లే ఆఫ్స్‌లో 97, 96 పరుగులతో అద్భుతంగా రాణించాడు. క్వాలిఫయర్ 2లో గుజరాత్‌పై ఆడిన ఇన్నింగ్స్‌కి లెజెండ్రీ క్రికెటర్లంతా ఫిదా అయ్యారు. 15 ఏళ్ల వయస్సులోనే ఇంత బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఎలా ఆడాడంటూ ఆశ్చర్యపోయారు. 63 ఫోర్లతో పాటు 72 సిక్సర్లు బాది క్రిస్ గేల్ రికార్డును ఊదేశాడు. ఐపీఎల్ 2026 మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్‌తో పాటు అన్ని బ్యాటింగ్ అవార్డులన్నీ వైభవ్‌కే దక్కాయి. ఒక్క మోస్ట్ ఫోర్స్ మినహా మిగతా అన్నీ కూడా వైభవ్ ఖాతాలోనే చేరాయి. అత్యధిక ఫోర్ల లిస్ట్‌లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ ఫస్ట్ ప్లేస్‌లో నిల్చొని అవార్డు



అందుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ సొంతం చేసుకున్న అవార్డుల జాబితా ఇదే. 436.5 పాయింట్స్‌తో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు సొంతం చేసుకున్నాడు. 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. భవిష్యత్తులో కూడా ఎవ్వరూ సాహసించలేని విధంగా 72 సిక్సర్లతో సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. 237.31 స్ట్రయిక్ రేట్‌తో సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచాడు. అదేవిధంగా చివరిదైన ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు కూడా వైభవ్ సూర్యవంశీకే దక్కడం విశేషం. బ్యాటింగ్ విభాగంలో ఒక్క ఫోర్స్ మినహా మిగతా అన్నీ వైభవ్ సూర్యవంశీనే సొంతం చేసుకున్నాడు. ఇక బౌలింగ్ విభాగంలో పర్పుల్ క్యాప్‌ను 29 వికెట్లతో కగిసో రబడా సొంతం చేసుకున్నాడు. ఎక్కువ డాట్ బాల్స్ వేసిన బౌలర్‌గా మొహమ్మద్ సిరాజ్ (172) నిలిచాడు. ఫెయిర్ ప్లే అవార్డును పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. క్యాచ్ ఆఫ్ ది సీజన్ అవార్డును కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేయర్ మనీష్ పాండే సొంతం చేసుకున్నాడు.



# జూన్ 6 నుంచే నాన్‌స్టాప్ క్రికెట్ ధమాకా..

క్రికెట్ ప్రేమికులను రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ 2026 సీజన్ ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ లీగ్‌లో కింగ్ విరాట్ కోహ్లీ అజేయంగా 75 పరుగులు చేసి ఆర్‌సీబీని గెలిపించి తన సత్తా చాటాడు. అయితే ఐపీఎల్ వినోదం ముగియడంతో ఇక ఫ్యాన్స్ అందరి కళ్ళు అంతర్జాతీయ క్రికెట్‌పై పడ్డాయి. గత మార్చి నెలలో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమ్ ఇండియా ఆటగాళ్లు ఐపీఎల్‌లో బిజీగా ఉండటం వల్ల ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. కానీ ఇప్పుడు ఐపీఎల్ ముగియడంతో వారం తిరక్కుండానే జూన్ 6 నుంచి భారత జట్టు మళ్లీ రంగంలోకి దిగుతోంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఏమాత్రం గ్యాప్ లేకుండా శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లతో కూడిన టీమిండియా జూన్ 6 నుంచి మైదానంలోకి అడుగుపెట్టబోతోంది. దీనికి న్యూ చండీగఢ్ వేదిక కానుంది. జూన్ 6 నుంచి జూన్ 10 వరకు భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ఒకే ఒక్క చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ టెస్ట్ మ్యాచ్ ముగిసిన వెంటనే జూన్ 13 నుంచి జూన్ 20 వరకు ఈ రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగబోతోంది. ఈ సిరీస్‌తో భారత్ లాంగ్ ఇంటర్నేషనల్ సీజన్‌కు శ్రీకారం చుట్టనుంది. అఫ్గానిస్తాన్ సిరీస్ పూర్తి కాగానే టీమ్ ఇండియా విదేశీ పర్యటనలకు బయలుదేరుతుంది. జూన్ 26 నుంచి జూన్ 29 వరకు ఐర్లాండ్ పర్యటనలో భాగంగా భారత్ 2 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఆ వెంటనే జూలై నెలలో ఇంగ్లాండ్‌తో భారీ సిరీస్ షెడ్యూల్ అయింది. జూలై 1 నుంచి జూలై 11 వరకు ఇంగ్లాండ్ గడ్డపై 5 మ్యాచ్‌ల భారీ టీ20 సిరీస్, ఆ తర్వాత జూలై 14 నుంచి జూలై 19 వరకు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనున్నాయి. ఈ ఇంగ్లాండ్ పర్యటన భారత జట్టుకు అత్యంత ప్రతిష్టాత్మకం కానుంది. ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే జూలై 23 నుంచి జూలై 26 వరకు జింబాబ్వే దేశంలో భారత్ 3 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇక ఆగస్టు నెలలో టీమిండియా పొరుగు దేశమైన శ్రీలంకలో పర్యటించాల్సి ఉంది. లంకతో భారత్ 2 టెస్ట్ మ్యాచ్‌లు, అలాగే 3 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. అయితే ఈ శ్రీలంక పర్యటనకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.



# రూ. 2.85 కోట్లు సంపాదించాడు

ఈ ఏడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ ఎన్నో రికార్డులు బద్దలుకొట్టాడు. దాంతో సీజన్ ముగింపు రోజున చాలా అవార్డులు సొంతం చేసుకున్నాడు. ప్రతీ అవార్డుకు కూడా ప్రైజ్‌మనీ ఉంటుంది. ఐపీఎల్ కాంట్రాక్ట్, ఐపీఎల్ మ్యాచ్ ఫీజు, సీజన్ అవార్డులు అన్నీ కలుపుకొని వైభవ్ సూర్యవంశీ రూ. 2.85 కోట్లు సంపాదించాడు. వీటికి అదనంగా ప్రతీ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ఎలక్ట్రిక్ స్ట్రయికర్ ఆఫ్ ది మ్యాచ్, మోస్ట్ సిక్సెస్ ఆఫ్ ది మ్యాచ్ ఇవన్నీ మళ్లీ అదనమే.ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ అందరి దృష్టిని ఆకర్షించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున 2025లో ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం ఒక్క సీజన్‌తోనే యూనివర్శల్ బాస్ బేబీగా పేరు తెచ్చుకున్నాడు. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే ఐపీఎల్ రికార్డులన్నీ బద్దలు కొట్టేశాడు. క్రిస్ గేల్ ఎన్నో ఏళ్లుగా కాపాడుకుంటూ వచ్చిన అత్యధిక సిక్సర్ల రికార్డును కూడా కొల్లగొట్టేశాడు. ఈ సీజన్‌లో కేవలం రికార్డులే కాదు రివార్డులు కూడా వైభవ్ సంపాదించాడు. ఐపీఎల్ 2026లో అత్యధిక అవార్డులు అందుకుని రివార్డులు తీసుకున్న ప్లేయర్‌గా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. ఆరెంజ్ క్యాప్‌తో పాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు, సూపర్ స్ట్రయికర్, సూపర్ సిక్సెస్ ఇలా బ్యాటింగ్ తరపున అన్ని అవార్డులూ వైభవ్ సూర్యవంశీకే దక్కాయి. ఒక్క మోస్ట్ ఫోర్స్ అవార్డు మాత్రం సాయి సుదర్శన్ సొంతం చేసుకున్నాడు. ఈ అవార్డులు అన్నిటికీ వైభవ్ సూర్యవంశీకి డబ్బులు వచ్చాయి. ఐపీఎల్ మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ. 1.1 కోటి ధరకు సొంతం చేసుకుంది. ఐపీఎల్‌లో వైభవ్ ఫస్ట్ కాంట్రాక్ట్ కూడా ఇదే. ఈ డబ్బుతో పాటు ప్రతీ మ్యాచ్ ఆడినందుకు కూడా ఫీజు ఉంటుంది. ఒక్కో మ్యాచ్‌కు రూ. 7.5 లక్షల చొప్పున ఈ సీజన్‌లో మొత్తం 16 మ్యాచ్‌లు ఆడాడు.

# గుజరాత్ టైటాన్స్ జట్టుకు త్రుటిలో తప్పిన ప్రమాదం..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన గుజరాత్ టైటాన్స్ జట్టుకు కొద్దిసేపటికే ఒక ఊహించని ప్రమాదం ఎదురైంది. ఆదివారం రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం నుంచి మ్యాచ్ ముగించుకుని ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ హోటల్‌కు తిరిగి వెళ్తుండగా వారి టీమ్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. బస్సులో షార్ట్ సర్క్యూట్ సంభవించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అయితే, అప్రమత్తమైన సిబ్బంది ఆటగాళ్లందరినీ వెంటనే సురక్షితంగా కిందకు దించేయడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పింది. బస్సులో షార్ట్ సర్క్యూట్ అవ్వడం వల్ల క్షణాల వ్యవధిలోనే లోపల దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది వాహనం నుండి కిందకు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రత్యామ్నాయ బస్సు అందుబాటులో లేకపోవడంతో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు దాదాపు గంటపాటు రోడ్డుపైనే వేచి చూడాల్సి వచ్చింది. ఆ తర్వాత ఫ్రాంచైజీ యాజమాన్యం వేరే బస్సును ఏర్పాటు చేయడంతో అందరూ సురక్షితంగా హోటల్‌కు చేరుకున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ క్షేమంగా ఉన్నారని అధికారులు ధృవీకరించారు. ఐపీఎల్ 2026 ఫైనల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో గుజరాత్ టైటాన్స్ 5 వికెట్ల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ కేవలం 155/8 పరుగులకే పరిమితమవగా.. ఆర్సీబీ ఆ లక్ష్యాన్ని ఛేదించి వరుసగా రెండో ఏడాది కూడా ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మైదానంలో ఓటమి బాధతో ఉన్న టైటాన్స్ జట్టుకు, ఈ బస్సు ప్రమాదం మరింత ఆందోళన కలిగించింది. గత కొద్దిరోజులుగా గుజరాత్ టైటాన్స్ జట్టుకు ప్రయాణ షెడ్యూల్ చాలా భారంగా మారింది. మే 26న ధర్మశాలలో ఆర్సీబీతో క్వాలిఫైయర్-1 ఆడిన జట్టు, ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్‌తో క్వాలిఫైయర్-2 ఆడేందుకు మే 27న ముల్లాన్‌పూర్‌కు ప్రయాణమైంది. అక్కడ మే 29న మ్యాచ్ ముగిశాక, మే 30న అహ్మదాబాద్ బయలుదేరాల్సి ఉండగా.. ప్రతికూల వాతావరణం వల్ల వారి చార్టర్డ్ ఫ్లైట్ దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. దీనివల్ల శనివారం అర్ధరాత్రి మాత్రమే వారు అహ్మదాబాద్ చేరుకోగలిగారు. ఈ విపరీతమైన అలసట వల్లే ఫైనల్‌లో జట్టు ఘోరంగా విఫలమైందా? అని మ్యాచ్ అనంతరం విలేకరులు ప్రశ్నించగా.. గుజరాత్ టైటాన్స్ క్రికెట్ డైరెక్టర్ విక్రమ్ సోలంకి ఆ నెపాన్ని షెడ్యూల్‌పైకి నెట్టడానికి నిరాకరించారు. "ఆర్సీబీ చాలా బాగా ఆడి గెలిచింది. వరుస మ్యాచ్‌ల వల్ల మేము అలసిపోయామని చెప్పి వారి గెలుపు క్రెడిట్‌ను తగ్గించలేము. మా స్కోరు తక్కువైనప్పటికీ మా బౌలర్లు పోరాడారు" అని సోలంకి వ్యాఖ్యానించారు.

# కెనడా క్రికెట్ బోర్డుపై సస్పెన్షన్ వేటు

ఐసీసీ తాజాగా ఒక ఊహించని నిర్ణయం తీసుకుని క్రీడా ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పటివరకు పలు ప్రపంచకప్ టోర్నమెంట్లలో పాల్గొన్న కెనడా క్రికెట్ బోర్డు పై ఐసీసీ తక్షణమే అమలులోకి వచ్చేలా సస్పెన్షన్ వేటు వేసింది. ఐసీసీ సభ్యత్వ నిబంధనలను, బాధ్యతలను కెనడా క్రికెట్ బోర్డు తీవ్రంగా ఉల్లంఘించిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. మే 31న అహ్మదాబాద్‌లో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ కీలక తీర్పు వెలువడింది. కెనడా క్రికెట్ బోర్డును సస్పెండ్ చేస్తున్నట్లు ఐసీసీ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే ఈ నిషేధం కేవలం అడ్మినిస్ట్రేషన్ కు మాత్రమే పరిమితం కానుంది. దీనివల్ల కెనడా దేశానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వారు ఎప్పటిలాగే ఐసీసీ నిర్వహించే అన్ని అంతర్జాతీయ టోర్నమెంట్లలో సాధారణంగానే పాల్గొనవచ్చని ఐసీసీ భరోసా ఇచ్చింది. ఆటగాళ్ల భవిష్యత్తు, వారి ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండటం కోసం ఐసీసీ ఒక ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిధులను నేరుగా అందజేయనుంది. కెనడా క్రికెట్ బోర్డుపై విధించిన ఈ నిషేధాన్ని ఎత్తివేయడానికి ఐసీసీ కొన్ని కఠినమైన షరతులను విధించింది. బోర్డులోని పరిపాలనా లోపాలను, ఆర్థిక అవకతవకలను పూర్తిగా సరిదిద్దడమే ఈ షరతుల ముఖ్య ఉద్దేశం. కెనడా బోర్డు ఈ దిశగా పనులు చేస్తోందా లేదా అని నిరంతరం గమనించడానికి, పర్యవేక్షించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కమిటీని



కూడా ఏర్పాటు చేయబోతోంది. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో కెనడా బోర్డు పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఐసీసీ మీటింగ్‌లో కెనడా నిషేధంతో పాటు మరికొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. సాధారణంగా టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు ఆటను ముందే ముగించేస్తుంటారు, ఇది ఫ్యాన్స్‌కు తీవ్ర నిరాశ కలిగిస్తుంది. దీనిని నివారించడం కోసం.. మ్యాచ్ సమయంలో వెలుతురు తగ్గినప్పుడు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరిస్తే గనుక, ఎరుపు రంగు బంతికి బదులుగా పింక్ బాల్ ఉపయోగించవచ్చనే సరికొత్త ప్రతిపాదనకు ఐసీసీ ఆమోదం తెలిపింది. దీనివల్ల రాబోయే రోజుల్లో సాధారణ టెస్ట్ మ్యాచ్‌లలో కూడా పింక్ బాల్ మ్యాజిక్ కనిపించనుంది.ఈ కీలక సమావేశంలో పురుషుల టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన క్వాలిఫైయింగ్ ప్రక్రియపై కూడా చర్చలు జరిగాయి. రాబోయే ప్రపంచకప్ టోర్నీల కోసం ఒక భారీ గ్లోబల్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను నిర్వహించే విషయంపై ఐసీసీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. దీనివల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌కు అర్హత సాధించేందుకు మరింత సమానమైన అవకాశాలు లభిస్తాయి.

# అరసన్‌లో ప్రియాంక అరుల్ మోహన్



వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ.. దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది అందాల తార ప్రియాంక మోహన్. గతేడాది 'ఓజీ'తో అలరించిన ఈమె.. ఈ ఏడాది 'మేడ్ ఇన్ కొరియా'తో ప్రశంసలు దక్కించుకుంది. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరో శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అరసన్'. వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా ప్రియాంక మోహన్‌ను ఎంపిక చేసే పనిలో పడిందట చిత్రబృందం. ప్రస్తుతం ఈ విషయంపైనే చర్చలు జరుగుతున్నాయని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రియాంక సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'తో పాటు కవిన్ సరసన మరో చిత్రంలో నాయికగా బిజీగా ఉంది.

------------

# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

## నగరంలోని విమల్ థియేటర్ వద్ద కొంత షూట్ కోసం యత్నాలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# పెద్ద మనసు చాటుకున్న హీరో సూర్య..

## 'కరుప్పు' టీమ్‌కు ఖరీదైన కార్లు బహుమతి

తన సినిమా విజయంలో భాగమైన సాంకేతిక నిపుణులపై బహుమతుల వర్షం కురిపించడంలో హీరో సూర్య ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తన బ్లాక్‌బస్టర్ చిత్రం 'కరుప్పు' సాధించిన భారీ విజయం సందర్భంగా చిత్ర బృందంలోని కీలక సభ్యులకు ఖరీదైన కార్లను బహుమతిగా ఇచ్చి మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఈ ఏడాది తమిళంలో అతిపెద్ద హిట్‌లలో ఒకటిగా నిలిచింది.

ఈ విజయానికి కృతజ్ఞతగా, సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణుకు సూర్య ఖరీదైన మహీంద్రా బీఈ 6 బ్యాట్‌మ్యాన్ ఎడిషన్ ఎలక్ట్రిక్ కారును బహుమతిగా అందించారు. సుమారు రూ. 30-40 లక్షల విలువైన ఈ ప్రత్యేకమైన కారును అందుకున్న విష్ణు, తన ఆనందాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. కారుతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తూ.. "ఇది దేవుడి ఆశీర్వాదం! థ్యాంక్యూ సూర్య సర్. మీది చాలా పెద్ద మనసు!!!" అని రాసుకొచ్చారు. సినిమా అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేయడంలో విష్ణు పనితనం కీలక పాత్ర పోషించింది.



సూర్య తన ప్రశంసలను కేవలం సినిమాటోగ్రాఫర్‌కే పరిమితం చేయలేదు. 'కరుప్పు' సినిమాకు అద్భుతమైన నేపథ్య సంగీతం, చార్ట్‌బస్టర్ పాటలు అందించిన సంగీత దర్శకుడు సాయి అభ్యంక్కర్‌కు కూడా ఇదే మోడల్ కారును బహుమతిగా ఇచ్చారు. వీరితో పాటు ఎడిటర్ ఆర్ కలైవానన్‌కు కూడా సూర్య కారు బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం. మే 15న విడుదలైన ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా, తన కథనంతో పాటు సాంకేతిక విలువలతోనూ విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

విజయాన్ని తన సహచరులతో పంచుకునే సూర్య మంచి మనసు గురించి చిత్ర పరిశ్రమలో అందరికీ తెలిసిందే. గతంలో కూడా ఆయన పలుమార్లు తన చిత్ర బృందానికి ఇలాంటి విలువైన బహుమతులు అందించారు. సూర్య ఔదార్యంపై అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నటుడు ఆర్జే బాలాజీ వంటి వారు సూర్య పెద్ద మనసును కొనియాడారు. కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా సూర్య గొప్ప నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు అభినందిస్తున్నాయి.

# వ్యక్తిత్వ హననం చేసే ట్రోల్ చేస్తున్న వారిపై మాధురి మండిపాటు

సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్న వారిపై మండిపడ్డారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురి దీక్షిత్. ఆమె, కథానాయిక త్రిప్తి దిమ్రీ, ధర్ణ దుర్గా ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మా బెహెన్'. ఈ నెల 5న ఓటీటీ వేదికగా ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలోనే మాధురి, త్రిప్తి ఓ ఇంటర్వ్యూలో సామాజిక మాధ్యమాల్లో నటీమణులపై వస్తున్న ట్రోల్స్ గురించి తమ వ్యక్తిగత అభిప్రాయాల్ని పంచుకున్నారు. ఐశ్వర్య 20 ఏళ్లుగా కేన్స్ చిత్రోత్సవాలకు హాజరవుతున్నారు. దేశం మొత్తానికి గర్వ కారణంగా నిలిచిన వ్యక్తి ఆమె. అలాంటి ఆమెను దుస్తులు, ఆకృతి లాంటి ఇతరత్రా వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుని మరి వ్యాఖ్యలు చేస్తున్నారు. అలా చేసి ఆమె స్థాయిని తగ్గించలేరు. అలాంటి వ్యక్తులపై ట్రోల్స్ చేసేవారు నేటి యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో గ్రహించాలని అనుకుంటున్నాను. మీ విలువ మీ రూపం పై ఆధారపడి ఉంటుంది, విజయాలపై కాదు అనే సందేశం ఇస్తున్నారా? ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే సందేశం. ఇది వరకు కూడా ఇలాంటివి ఉండేవి కానీ, ఇప్పుడు ప్రతి చిన్న విషయాన్ని కంటెంట్‌గా మార్చుతున్నారు. ఇది కొంచెం చికాకుగా అనిపించినా.. నేటి వాస్తవమిదే' అన్నారు. త్రిప్తి మాట్లాడుతూ.. 'ఇంట్లో కూర్చుని ఇతరులపై వ్యాఖ్యలు చేయడం చాలా సులభం. కానీ, వారి స్థానంలో ఉండి ఆలోచిస్తే దాని వెనుక పడిన కష్టం గురించి తెలుస్తుంది.



# ప్రేక్షకులు దేవుళ్లు..

## సినిమా ఓ సేవ: జాన్వీ కపూర్



సినిమా చూసే ప్రేక్షకులు దేవుళ్లతో సమానమని త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమా హీరోయిన్ జాన్వీ కపూర్ అభిప్రాయపడింది. సినిమా తీయడం వారికి చేసే ఓ గొప్ప సేవ అని వ్యాఖ్యానించింది. వారి అభిప్రాయాలే నటీనటులను మరింత రాటుదేలేలా చేస్తాయని తెలిపింది. ప్రేక్షకులను అలరించడానికే తాము నిరంతరం శ్రమిస్తామని జాన్వీ పేర్కొంది. సోషల్ మీడియాలో కొందరు సినిమా చూడకుండానే పెదవి విరుస్తుంటారని, అయినా వారి అభిప్రాయాలను తాము పూర్తిగా కొట్టిపారేయలేమని చెప్పింది. ప్రేక్షకుల అభిప్రాయాలు ఎంత కఠినంగా ఉన్నా.. అవి తమ పనితీరును మెరుగుపరుచుకోవడానికి ఎంతో సాయపడతాయని వివరించింది. మంచి ఉద్దేశంతో పూర్తి హార్డ్ వర్క్‌తో, నిజాయతీగా తీసే ఏ సినిమా అయినా కచ్చితంగా ప్రేక్షకులకు చేరుతుందని జాన్వీ ధీమా వ్యక్తం చేసింది. జనం తొందరగా ఒక అంచనాకు వచ్చేసినప్పటికీ సినిమాలో దమ్ముంటే ఆదరిస్తారని చెప్పింది. ప్రేక్షకులు ఇచ్చే ప్రతి ఫీడ్‌బ్యాక్‌ను మనస్ఫూర్తిగా స్వీకరిస్తానని స్పష్టం చేసింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా వస్తున్న 'పెద్ది' సినిమాలో జాన్వీ నటించిన విషయం తెలిసిందే. ఈ భారీ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# పొలాచ్చిలో చిరు మూవీ షూటింగ్

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. 'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్‌లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

------



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com